

చీఫ్ ఎడిటర్: దొండ్లవారు భవ్య (జర్నలిస్ట్)

గ్లోబల్ వార్త

RNI.No:-APTEL/26/A2902

జాతీయ తెలుగు దినపత్రిక

గ్లోబల్ వార్త
తెలుగు దినపత్రిక

"అతికొద్ది కాలంలోనే అత్యధిక ప్రజాదరణ పొందిన"
"గ్లోబల్ వార్త" జాతీయ తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
అన్నమయ్య జిల్లాలోని నియోజకవర్గాల్లో
రాయచోటి,
రాజంపేట, రైల్వేకోడూరు,
మదనపల్లి, పీలేరు,
తంబళ్ళపల్లి, పుంగనూరు
విలేకరులు కావలెను
వివరాలకు కింద ఉన్న ఫోన్ నెంబర్‌ను సంప్రదించండి.
ఫోన్ నెంబర్స్ - 7093627232, 9392480345, 08562-461571
MAIL ID : globalvarthaindia@gmail.com

సంపుటి 1 | సంచిక 66 | 07 -11-2026 | శనివారం | పేజీలు -4 | వెల-రూ. 5

మత్స్యకారుల కుటుంబాలకు
సీఎం ప్రగాఢ సానుభూతి



తమిళనాడు మత్స్యకారుల బోటు ప్రమాదంపై సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈనెల 3న తమిళనాడుకు చెందిన మత్స్యకారుల బోటు.. ప్రకాశం జిల్లా కొత్తపట్నం వద్ద సముద్రంలో బోల్తా పడి తీరానికి కొట్టుకొచ్చిన విష యం తెలిసిందే. బోటులో మొత్తం 9 మంది ఉండగా... ఏడుగురు మృతి చెందారు. మరో ఇద్దరు గల్లంతయ్యారు. 'మురసు' తుఫాన్ ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్లే ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు.గల్లంతైన ఇద్దరి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. సమన్వయంతో పనిచేయాలని కోస్ట్‌గార్డ్, మెరైన్ పోలీసులు, స్థానిక మత్స్యకారులకు సూచనలు చేశారు. పోస్టుమార్టం తదితర ప్రక్రియలు త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. తమిళనాడు అధికారులతో సమన్వయం చేసుకుని మృతదేహాలను వారి స్వస్థలాలకు పంపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

హోంమంత్రి అనిత...

తమిళనాడు మత్స్యకారుల బోటు ప్రమాదంపై హోంమంత్రి అనిత విచారం వ్యక్తం చేస్తూ.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తుఫాన్ ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్లే ప్రమాదం జరిగిందన్నారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీసులు సమన్వయంతో పనిచేయాలని హోం మంత్రి అనిత సూచించారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విచారం

గల్లంతైన వారి కోసం గాలింపు ముమ్మరం చేయాలని దిశానిర్దేశం

గ్లోబల్ వార్త - విజయవాడ



మురసు తుపాను అలజడిలో తమిళనాడుకు చెందిన మత్స్యకారుల బోటు సముద్రంలో మునిగి ఏడుగురు మృతి చెందిన ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ ద్వారా బోటు ప్రమాద వివరాలు తెలుసు కున్నారు. బోటు ప్రమాదానికి గురైన సమయం లో 9 మంది మత్స్యకారులు అందులో ఉండగా, ఇప్పటి వరకు ఏడు మృతదేహాలు లభ్యమయ్యా యని, మరో ఇద్దరి ఆచూకీ లభించలేదని కలెక్టర్ వివరించారు. గల్లంతైన వారి కోసం కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీసులు, స్థానిక మత్స్యకార బృందాల సమన్వయంతో గాలింపు చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రివర్యులు సూచించారు. మృత దేహా ల గుర్తింపు, పోస్టుమార్టం ప్రక్రియ త్వరగా పూర్తి చేసి వారి స్వస్థలాలకు తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. తుపాను హెచ్చరికల సమయంలో మత్స్యకారులు సము ద్రం లోకి వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవా లని, సముద్రంలో అలజడులకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలియబరుస్తూ, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం చేశారు.

దాగని ...అమిత్ - మెగా దోస్తానా!?



దాచిన దాగదు వలపు' అన్నట్టే రాజకీయాలలోనూ ప్రజా జీవితంలోనూ ఎవరు ఎటు మొగ్గు చూపుతున్నారనేది దాగే విషయం కాదు. మేము రాజకీయాలకు దూరంగా వున్నా మనీ మాకు దేంతో సంబంధం లేదని ఎంతగా ప్రకటిస్తున్నా అదృశ్య అభిమాన బంధాలు లాగుతూనే వుంటాయి. కేంద్ర మంత్రి అమిత్ షా ఆదివారం నాడు హైదరాబాద్ వచ్చినపుడు జరిగింది అదే. 'ఓట్ చోర్' వ్యతిరేక వెల్లువ ఊపేస్తున్న సమయంలో కౌంటర్ ప్రచారం పెం చేందుకు అమిత్ షా వచ్చారు. ఒక రాజకీయ పార్టీగా అది ఆయన హక్కు అయితే విదేశీ యుల ఓట్ల కోసమే రాహుల్ గాంధీ ఈ నిరస నలు నడిపిస్తున్నారని అమిత్ షా చేసిన ఆరోపణ హాస్యాస్పదమైంది. మూడున్నర కోట్ల మంది విదేశీయులు ఓట్లు పొందారని ఆయన ఆరోపిం చారు గానీ నిజానికి తొమ్మిది రాష్ట్రాల 'సర్'లో దాదాపు పది కోట్ల ఓట్లలో తేలిన విదేశీయులు 1600 మంది మాత్రమే. దాన్ని కూడా ఇంకా పరిశీలించాలి. ఈ వాస్తవాలతో మాకెందుకుగానీ మా రాజకీయం మాదేనన్నది అమిత్ భాయ్ బూకరింపు. ఇదిగో ఇలాంటి సంక్లిష్ట సన్ని వేశంలో ఎంట్రీ ఇచ్చాడు మన మెగాస్టార్. కుమా రుడు రామ్‌చరణ్‌తో కలసి హోటల్లో అమిత్ షాను చిరంజీవి కలుసుకోవడం మర్యాద పూర్వక మేనని ఎవరూ అనుకోరు. అందులోనూ ఒక రాజకీయ యుద్ధం చేసేందుకు వచ్చిన నాయకులను అలాంటప్పుడు కలవరు. అయితే సరిగ్గా ఆ కారణంతోనే వారు కలిశారు. సంద ర్భం, సారాంశం లేదా టెక్స్ట్, కాంటెక్స్ట్ అన్నవే ఎప్పుడూ కీలక పాత్ర వహిస్తాయి. ప్రతిపక్షంపై దాడి చేసేందుకు వచ్చిన హోంమంత్రిని కలవ డం యాదృచ్ఛికమవదు. పైగా చిరంజీవిని బిజెపి లోకి రమ్మని ప్రధాని మోడీతో సహా ఆహ్వానించి వున్నారు. నేరుగా చేరకపోయినా అటే మొగ్గుం టుందని చిరు చాలా సార్లు తన చర్యలతో సూచిం చారు. ఇప్పుడు 'సర్' సమర ఘట్టం లోనూ అదే జరిగింది. తమ్ముళ్లు పవన్ కల్యాణ్, నాగబాబు ఉభయులూ ఎన్‌డిఎ లో ముఖ్య భాగస్వాములుగా, సనాతన వీరులుగా వున్నప్పు డు చిరంజీవి మాత్రం మరోలా వెళతారా? కాకుంటే రజనీకాంత్‌లా కాలయాపన చేస్తున్నా రు. ఏదో సమయంలో ఏదో పెద్ద బాధ్యత తీసుకోవచ్చనే సందేహాలు బలంగా వున్నాయి.

నటులపైనా కత్తి, ఒత్తిడి

ఇది కూడా ప్రముఖ నటుల రాజకీయ సామాజిక కదలికల కథే. నటుడు ప్రకాశ్ రాజ్ ఈ మధ్య రామ్‌లీలా మైదానంలోనూ మాట్లా డారు. గౌరీ లంకేశ్ హత్యను ఖండించిన సమ యం నుంచి ఆయన మతతత్వం, నిరంకుశత్వం వ్యతిరేక పోరాటంలో ముందు నిలబడుతున్నారు. మామూలుగా సినిమా నటులు ఇంత ధైర్యంగా ప్రతిపక్ష పాత్ర తీసుకోవడానికి జంకుతారు. అయితే ప్రకాశ్‌రాజ్ మాత్రం ధైర్యంగా నిలవ డమే గాక మోడీని సయితం నేరుగా విమర్శిం చేందుకు వెనుకాడటం లేదు. దీనివల్ల చాలా నష్టం జరిగినా నిర్బంధం ఎదురైనా ఆయన తగ్గకపోవడం విశేషం. తాజాగా ఆయన భార్య, ప్రముఖ కొరియోగ్రాఫర్ పోనీ వర్మ మాట్లాడుతూ తన అభిప్రాయాలు మార్చుకోని కారణంగా ప్రకాశ్ రాజ్ చాలా అవకాశాలు కోల్పోవడానికి సిద్ధమైనారని చెప్పారు.

అయితే ఆయన భద్రత గురించి మాత్రం ఆమె ఆందోళన వెలిబుచ్చారు. ఇదే సమయంలో నటుడు ఇమ్రాన్ ఖాన్‌కథ మరోలా వుంది. ఆయన అమీర్ ఖాన్ మేనల్లుడే గాక ప్రముఖ నటుడు కూడా. ఇటీవల ముంబాయిలో 'సర్' వ్యతిరేక ఆందోళనలో పాల్గొన్నారని ఆయనపై కక్ష సాధింపు మొదలుపెట్టారు. స్వతహాగా విదేశీ భారత పౌరుడు ఆయన. ఓవర్ సీస్ ఇండియన్ సిటిజన్ (ఒఐసి) కోటా కింద వచ్చిన వారు రాజకీయ వ్యవహారాలలో తల దూర్చ కూడదని నోటీసులిచ్చి ఆయనను వేధిస్తున్నారు. తనకు ఈ నిబంధనలు తెలియవని, అయినా తాను ప్రజాస్వామ్యం కోసం పోరాడే వారికి తోడు నిలిచానని ఇమ్రాన్ చెప్పారు. ఇకపైన జాగ్రత్త వహిస్తానని అండర్ టేకింక్ కూడా ఇచ్చారు. ఈ కారణంగా కోర్టు ఆయన మరి కొంత కాలం దేశంలోనే వుండేందుకు అనుమతి నిచ్చింది. వీడియో ఉచ్చులో కర్ణాటకం అదేం చిత్రమో గానీ కర్ణాటక రాజకీయాలలో ఫోన్ ట్యాపింగ్‌లూ ఫేక్ విడియోలు ఎప్పుడూ సమస్యే. దేశంలో ఫిరాయింపుల, ప్రలోభాల రాజకీయం సాక్ష్యాధా రాలతో సహా దొరికింది 1980లలో వీరప్ప మొయిలీ టేపులు. ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే పదవినే వదులుకోవలసి వచ్చింది

తరువాయి 2లో

జగన్ నోట మరోసారి బాపూజీ తరహా పలుకులు

ఎన్నికలను చంద్రబాబు కబ్జా చేశారు
ఎస్ఈసీ, పోలీసులు, టీడీపీ కుమ్మక్కు: జగన్



గ్లోబల్ వార్త - అమరావతి

హేరామ్.. సేవ్ ఆంధ్ర, సేవ్ డెమోక్రసీ' అంటూ బాపూజీ తరహా పలుకులు వైసీపీ అధ్యక్షుడు జగన్ నోట మరోసారి వెలువడ్డాయి. తన పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతల అంశం 'సేఫ్ ఆంధ్రప్రదేశ్'గా ఉంటే.. నేడు చంద్రబాబు పాలనలో 'సేవ్ ఆంధ్రప్రదేశ్'గా మారిందని వ్యాఖ్యానిం చారు. తాడేపల్లి క్యాంపు కార్యాల యంలో గురువారం ఎప్పటిలానే ఎంపిక చేసుకున్న మీడియాతో మాట్లాడారు. తన పాలన లో ప్రజాస్వామ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయని, 85 శాతం స్ట్రయిక్ రేటు సాధిం చామని జగన్ కితాబిచ్చుకున్నారు.

తాజా స్థానిక సంస్థల ఎన్నికల్లో చంద్రబాబు దౌర్జన్యాలు చేశారంటూ ఆరోపించారు. ఎలక్షన్ల కంటే సెలక్షన్లుగా మార్చేస్తూ మొత్తం ప్రక్రియను కబ్జా చేశారని ఆరోపించారు. పోలింగ్ స్టేషన్ల నుంచి వైసీపీ ఏజెంట్లను దౌర్జన్యంగా బయటకు పంపించడాన్ని నిరసిస్తూ రిటర్నింగ్ ఆఫీసర్‌కు వినతి పత్రం అందించేందుకు ధర్నా చేశానని అన్నారు. వినతి పత్రం అందించేందుకు వెళితే పోలీసులు కేసులు పెడతారా అని ప్రశ్నించారు. ఎస్ఈసీ, పోలీసులు, రిటర్నింగ్ అధికారులు, టీడీపీ కుమ్మక్కయ్యాక జరిగే వాటిని ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఎన్నికలంటారా అని ప్రశ్నించారు.


అండగా ఉంటాం అధైర్యపడొద్దు : సీఎం చంద్రబాబు

గ్లోబల్ వార్త - అమరావతి

తుఫాన్ బాధితులకు అండగా ఉంటామని, అధైర్యపడవద్దని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా కల్పించారు. బాపట్ల జిల్లాలోని మురసు తుఫాన్ ప్రభావిత ప్రాంతా ల్లో ఈరోజు (శుక్రవారం) సీఎం పర్యటించారు. బాపట్ల జిల్లాలోని జిల్లెళమూడిలో నీట మునిగిన వరి పంటను ముఖ్యమంత్రి పరిశీ లించారు. నీట మునిగి పంట నష్టపోయిన రైతులతో సీఎం మాట్లాడి ధైర్యం చెప్పారు. పంటలపై అన్నదాతలు ఎంతమేర పెట్టుబడులు పెట్టారని అడిగి తెలుసుకున్నారు.కరవు పరిస్థితుల్లో కూడా కూటమి ప్రభుత్వం నీరు ఇచ్చి పంటలను ఆదుకుందని ముఖ్యమంత్రికి రైతులు తెలిపారు. పంట చేతికి వచ్చే సమయంలో తుఫాన్ దెబ్బ తీసిందంటూ ఆవేదనతో సీఎంకు పరిస్థితిని రైతన్న లు వివరించారు. పంటల బీమా చేయించుకున్నారా అని అన్నదాత లను ముఖ్యమంత్రి అడిగారు. ప్రకృతి విపత్తుల సమయంలో పంట బీమాతో పాటు ప్రభుత్వం ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ రైతులను ఆదుకుంటుందని చెప్పారు. పంటల బీమా చేయించుకుంటే కలిగే ప్రయోజనాలపై పెద్దఎత్తున అవగాహన కల్పిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

జిల్లెలమూడిలో వరద ప్రవాహాలను పరిశీలించిన సీఎం

జిల్లెలమూడి వంతెన వద్ద వరద ప్రవాహాలను సీఎం పరిశీలించారు. వాగు ఉధృతి కారణంగా చాలా ప్రాంతాలు నీట మునిగినట్లుగా అధికారులు, మంత్రి కొలుసు పార్థసారధి, స్థానిక ప్రజా ప్రతినిధులు తెలిపారు. గ్రామానికి వచ్చిన సీఎంను జిల్లెళమూడి అమ్మ భక్తులు కలిశారు. వారు అందిస్తున్న సేవలను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.



జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థ.. అత్యాధునిక డ్రోన్ కెమెరాలతో నిరంతర నిఘా : ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్

గ్లోబల్ వార్త - కడప: జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శ కంగా జరిగేలా అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు శు క్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. కౌంటిం గ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నా మని, అత్యాధునిక డ్రోన్ కెమెరాల ద్వారా కౌంటింగ్ కేంద్రాలు, పరిసర ప్రాంతాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల ప్రవేశ ద్వారాల వద్ద ణఖీవీణ (డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్)ల ద్వారా తనిఖీలు నిర్వహిస్తామని, కేంద్రాలకు సమీపంలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి విస్తృతంగా పోలీసు పెట్రో లింగ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు పికెట్లు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తామ న్నారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి ఎన్నికల నిబంధనల ప్రకారం అనుమతి పొందిన అభ్యర్థులు, ఏజెంట్లను మాత్రమే అనుమతిస్తామని, వారు విధిగా ఎన్నికల నియమావళిని పాటించాలని సూచించారు.



కౌంటింగ్ అనంతరం గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీ లు నిర్వహించడం, బాణసంచా కాల్చడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. గెలుపొందిన, ఓటమి చెందిన అభ్యర్థులు, వారి మద్దతుదారులు సంయమనం పాటించాలని, ఎలాంటి ఘర్షణలకు, కవ్వింపు చర్యలకు పాల్పడరాదని సూచించారు. కౌంటింగ్ రోజున జిల్లాలో మద్యం విక్రయాలు నిషేధమని, నిబంధనలు ఉల్లంఘిం చిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పోలీస్ యాక్ట్ సెక్షన్ 30, దీచీూ సెక్షన్ 163 అమలులో ఉంటాయని, నిబం ధనలకు విరుద్ధంగా గుంపులుగా సంచరించడం, సభలు, సమా వేశాలు నిర్వహించడం నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, తప్పుడు ప్రచారం చేయ డం, కవ్వింపు చర్యలకు పాల్పడడం సహించేది లేదని స్పష్టం చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా ఎక్కడైనా శాంతిభద్రత లకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు పోలీసులకు సహకరించి జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఓటు హక్కును కాలరాశారు

ప్రజాస్వామ్యానికి పట్టపగలే పాతరేశారు...
స్థానిక సంస్థల ఎన్నికల తీరుపై గడికోట శ్రీకాంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం



గ్లోబల్ వార్త - రాయచోటి

ప్రజల మద్దతు, ప్రజాభిమానం, ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరగలేదని, అధికార బలంతో, పోలీసుల అండతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా ఎన్నికల ప్రక్రియను సాగించారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాయచోటి నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇంతటి దారుణమైన ప్రజాస్వామ్య పరిస్థితులను ఎన్నడూ చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకుని, తమకు నచ్చిన అభ్యర్థులను ఎన్నుకోవాల్సిన ఎన్నికలను భయభ్రాంతులు, బెదిరింపులు, దాడులు, అక్రమాల మధ్య నిర్వహించడం ప్రజాస్వామ్య వ్యవస్థకే గొడ్డలి పెట్టని విమర్శించారు. ఎన్నికలకు ముందురోజు రాత్రి నుంచే వైఎస్ఆర్ సీపీ ఏజెంట్లను అరెస్ట్ చేస్తామని పోలీసులు బెదిరించడం, వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు,నాయకులపైన,వారి ఇళ్లపై రౌడీమూకల దాడులు చేయడం, పోలింగ్ రోజున వైఎస్ఆర్ సీపీ ఏజెంట్లను ఉదయం 6 గంటలకే పోలింగ్ కేంద్రాలలోకి రానివ్వకుండా రౌడీ మూకలు అడ్డుపడడం,ఆ రౌడీమూకలకు పోలీసులు తోడుగా నిలిచారని ఆయన ధ్వజమెత్తారు.

గతంలో టీడీపీ ఎన్నికలను బహిష్కరించిన విషయం మరిచిపోయారా?

గతంలో వైఎస్ఆర్ సీపీ కూడా ఇలాగే చేసిందంటూ కొంతమంది తెలిసీ తెలియక మాట్లాడుతున్నారని, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని ఆయన హితవు పలికారు. గతంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికలను బహిష్క రించిన సందర్భంలో, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగినప్పటికీ పోటీలో ఆసక్తి లేక నామినేషన్లు వేసిన అభ్యర్థులు సైతం స్వచ్ఛందంగా తమ నామినేషన్లను ఉపసంహరించు కున్నారని గుర్తు చేశారు. ఆ విషయం అందరికీ తెలిసినప్పటికీ, అప్పటి పరిస్థితులకు, ఇప్పటి పరిస్థితులకు తేడా గుర్తించకుండా మాట్లాడటం విడ్డూరంగా ఉంద న్నారు. గతంలో ఎక్కడా ఈ విధంగా నామినేషన్లు వేయకుండా అడ్డుకోవ డం, అభ్యర్థులను బెదిరించడం, ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు రానీయ కుండా నిరోధించడం వంటి ఘటనలు చోటుచేసుకోలేదని స్పష్టం చేశారు.

నామినేషన్ వేయనీయకుండా.. వేసిన వారిని బెదిరించి.. చివరకు ఓటర్లను అడ్డుకుని!

ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిచ్చి, నామినేషన్ల దశ నుంచే అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. మొదట నామినేషన్లు వేయనీయకుండా అడ్డుకోవడం, ఎలాగోలా నామినేషన్లు వేసిన అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేయ డం, స్క్రూటినీ సమయంలో వివిధ కారణాలు చూపుతూ నామినేషన్లను తిరస్కరించే ప్రయత్నాలు చేయడం జరిగిందన్నారు. ఈ అడ్డంకులన్నిం టినీ అధిగమించి పోలింగ్ దశకు చేరుకున్నా, ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే పరిస్థితి లేకుండా చేశారని మండిపడ్డారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ప్రజలను సైతం లోపలికి రానీయకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్య చరిత్రలో దురదృష్టకరమైన పరిణామమని ఆవేదన వ్యక్తం చేశారు.

చిన్నమండెంలో ఎన్నికల బహిష్కరణకు కారణం పోలీసుల హెచ్చరికలే!

చిన్నమండెం మండలంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు ఎన్నికల ప్రచారానికి వెళ్లినప్పుడు చోటుచేసుకున్న పరిణామాలు అందరికీ తెలిసిందే నని అన్నారు. ప్రచార సమయంలో ఎదురైన అడ్డంకులు, పోలీసుల వ్యవహారశైలి, పోలీసులు తామే ఎన్నికలు నిర్వహిస్తామంటూ చేసిన హెచ్చరికల నేపథ్యంలో అక్కడి పరిస్థితులు ఎంతగా దిగజారాయో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఎన్నికలకు ముందు రోజు వైఎస్ఆర్ సీపీ జెడ్పీటీసీ అభ్యర్థి దేవనాథరెడ్డి ఎన్నికలను బహిష్క రిస్తున్నట్లు ప్రకటించాల్సి వచ్చిందని గుర్తుచేశారు. ప్రజాస్వామ్య బద్ధంగా పోటీ చేసి ప్రజల తీర్పు పొందాల్సిన అభ్యర్థి, ఎన్ని కల ముందురోజే బహిష్కరణ నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి రావడం అక్కడ నెలకొన్న పరిస్థితులకు నిదర్శనమన్నారు.

తరువాయి 3లో

వైఎస్ అనిల్ కుమార్తె వివాహ వేడుక
ఒకే వేదికపై జగన్, విజయ్, కేటీఆర్



గ్లోబల్ వార్త – చెన్నై: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి సోదరుడు వైఎస్ జార్జిరెడ్డి కుమారుడు వైఎస్ అనిల్‌రెడ్డి, మాలిని దంపతుల కుమార్తె శ్రేయరెడ్డి, అంజన-గోవింద్ బిలాని దంపతుల కుమారుడు ఉజ్వల్‌ల వివాహం గురువారం చెన్నైలోని లీలా ప్యాలెస్‌లో కనుల పండువగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దంపతులు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. మిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్, ప్రముఖ సినీ నటి త్రిష, ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ దంపతులు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దంపతులు హాజరై వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. పలువురు రాజకీయ, వ్యాపార రంగ ప్రముఖులు ఈ వివాహానికి విచ్చేయడంతో లీలా ప్యాలెస్ సందడిగా మారింది. కాగా, వైఎస్ జగన్ చెన్నైకి విచ్చేశారని తెలియడంతో పెద్ద సంఖ్యలో అభిమానులు ఘన స్వాగతం పలికారుఈ వివాహ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి తదితరులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు.

క్రాకర్స్ విక్రయదారులు ప్రభుత్వ నిబంధనలు, తప్పనిసరిగా పాటించాలి



గ్లోబల్ వార్త – పులివెందుల

దీపావళి పండుగను పురస్కరించుకొని పులివెందుల సబ్ డివిజన్ పరిధిలో బాణసంచా (క్రాకర్స్) విక్రయించే వ్యాపారులు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ నిబంధనలు మరియు సంబంధిత శాఖలు నిర్దేశించిన భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని బి, మురళి,ఎస్ డి పి ఓ పులివెందుల సూచించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మురళి నాయక్ పాటించవలసిన సూచనలు తెలియజేస్తూ బాణసంచా విక్రయాల సమయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా అగ్నిప్రమాదాలు, ప్రాణనష్టం మరియు ఆస్తి నష్టం జరిగే ప్రమాదం ఉన్నందున, క్రాకర్స్ విక్రయదారులు క్రింది సూచనలను ఖచ్చితంగా పాటించాలని తెలియజేశారు.

క్రాకర్స్ విక్రయదారులు తప్పనిసరిగా పాటించవలసిన భద్రతా సూచనలు:

1. బాణసంచా విక్రయించడానికి సంబంధిత అధికారుల నుంచి తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే లైసెన్స్ మరియు అవసరమైన అనుమతులు పొందాలి. లైసెన్స్ లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయాలు నిర్వహించరాదు.
2. సంబంధిత అధికారులు అనుమతించిన ప్రదేశాల్లో మాత్రమే క్రాకర్స్ దుకాణాలను ఏర్పాటు చేయాలి. జనావాసాలు, రద్దీ ప్రాంతాలు, పెట్రోల్ బంకులు, గ్యాస్ గోడౌన్లు మరియు ఇతర ప్రమాదకర ప్రదేశాలకు సమీపంలో దుకాణాలు ఏర్పాటు చేయరాదు.
3. ప్రతి క్రాకర్స్ దుకాణంలో తప్పనిసరిగా ఇసుక బకెట్లు, నీటి బకెట్లు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు వంటి అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలి. అత్యవసర పరిస్థితుల్లో వాటిని ఎలా ఉపయోగించాలో దుకాణ సిబ్బందికి అవగాహన ఉండాలి.
4. క్రాకర్స్ దుకాణాల వద్ద సిగరెట్లు, బీడీలు లేదా ఇతర పొగాకు ఉత్పత్తులను వినియోగించడం పూర్తిగా నిషేధం. దుకాణాల పరిసరాల్లో బహిరంగ మంటలు వెలిగించడం, వెల్డింగ్ పనులు నిర్వహించడం లేదా నిప్పు రవ్వలు ఏర్పడే పనులు చేయరాదు.
5. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదాలు జరగకుండా నాణ్యమైన విద్యుత్ వైరింగ్, పరికరాలు ఉపయోగించాలి. విద్యుత్ కనెక్షన్లు మరియు లైటింగ్ ఏర్పాట్ల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
6. క్రాకర్స్ నిల్వలను లైసెన్స్‌లో అనుమతించిన పరిమితికి మించి ఉంచరాదు. బాణసంచాను నిబంధనలకు విరుద్ధంగా అధిక పరిమాణంలో నిల్వ చేయరాదు. నిల్వ చేసిన బాణసంచాను సురక్షితమైన పద్ధతిలో ఉంచాలి.
7. బాణసంచా నిల్వ చేసే ప్రదేశాల్లోకి చిన్నపిల్లలు మరియు అనధికార వ్యక్తులు ప్రవేశించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దుకాణాల వద్ద పిల్లలు బాణసంచాతో ఆడుకోవడానికి లేదా వాటిని వెలిగించడానికి అనుమతించరాదు.
8. క్రాకర్స్ దుకాణాల వద్ద ప్రజల రాకపోకలకు, వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలి. అత్యవసర వాహనాలు వెళ్లేందుకు అవసరమైన మార్గాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకోరాదు.
9. నిషేధిత బాణసంచా, అనుమతులు లేని పేలుడు పదార్థాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమైన బాణసంచాను నిల్వ చేయడం లేదా విక్రయించడం చేయరాదు. అనుమతించిన శబ్ద పరిమితులు మరియు సమయ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి.
10. పోలీస్, అగ్నిమాపక మరియు రెవెన్యూ శాఖల అధికారులు నిర్వహించే తనిఖీలకు క్రాకర్స్ విక్రయదారులు పూర్తిస్థాయిలో సహకరించాలి. అధికారులు సూచించిన భద్రతా చర్యలను వెంటనే అమలు చేయాలి.

ఈ సందర్భంగా బి మురళి, ఎస్‌డిపిఓ పులివెందుల మాట్లాడుతూ, దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాన్ని నింపే పండుగ అని, అయితే బాణసంచా విక్రయాలు మరియు వినియోగం విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని తెలిపారు. కాబట్టి క్రాకర్స్ వ్యాపారులు కేవలం వ్యాపార ప్రయోజనాలకే పరిమితం కాకుండా ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు మరియు భద్రతా ప్రమాణాలను ఉల్లంఘించి బాణసంచా విక్రయాలు నిర్వహించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం. క్రాకర్స్ విక్రయదారులు పోలీస్ శాఖ సూచనలను పాటిస్తూ, ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకొని దీపావళి పండుగను ప్రశాంతంగా, సురక్షితంగా మరియు ప్రమాదరహితంగా జరుపుకోవాలని బి,. మురళి, ఎస్ డి పి ఓ పులివెందుల కోరారు.

ఏపీ విపత్తు నిర్వహణ భేష్..
ప్రభుత్వ పనితీరుపై కేంద్రం ప్రశంసలు

అర్నబ్', 'మురసు' జంట తుఫాన్‌ల విపత్తు నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్కార్ సేవలు భేష్‌గా నిలిచాయని కేంద్ర బృందం ప్రశంసలు కురిపించింది. తుఫాన్‌లపై సకాలంలో బాధితులకు అందిం చిన సేవలకు గానూ రాష్ట్ర ప్రభుత్వ తీరును కేంద్ర బృందం అభినందించింది. అయితే, 'అర్నబ్', 'మురసు' జంట తుఫాన్‌లు ఒకే వారంలో విరుచుకుపడటంతో 20 జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపించాయి. 120 కిలోమీటర్ల వేగంతో వీచిన గాలులు.. ప్రకృతి బీభత్సాన్ని దీటుగా ఏపీ ప్రభుత్వం ఎదుర్కొంది.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికత, ముందస్తు వ్యూహా లతో పెనుముప్పు తప్పింది.. ఆపదలో రాష్ట్రాన్ని సురక్షిత నాయకత్వం ఆదుకుంది. విపత్తు నిర్వహణ లో దేశానికే ఆదర్శంగా ఏపీ నిలించింది. తుఫాన్‌ల ప్రభావంతో కనిష్ఠ స్థాయికి ఆస్తి, ప్రాణనష్టం వచ్చింది. ప్రాణ రక్షణ కవచాళ్లాగా రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (ూూూణీూూ), ఆర్టీజీఎస్ అధికా రులు పనిచేశారు. కంట్రోల్ రూమ్ నుంచి 24/7 తుఫాన్‌ల పర్యవేక్షణ.. కచ్చితమైన అంచనాలతో యంత్రాంగం అప్రమత్తమైంది. ఏఐ, శాటిలైట్ సమాచారంతో ఫోన్లకు హెచ్చ రికలను ఏపీ సర్కార్ జారీ చేసింది. 'మనమిత్ర' వాట్సాప్ యాప్‌తో సత్వర సహాయం అంద జేసింది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీసు శాఖ ల సమన్వయం ద్వారా లక్షలాది మంది సురక్షిత ప్రాంతాలకు తరలించింది. పునరావాస కేంద్రా ల్లో బాధితులకు సర్కార్ అండగా నిలిచింది. నిరంతరాయంగా ఆహారం, తాగునీరు, వైద్యం అందజేసింది. రికార్డు వ్యవధిలో రాకపోకలను పునరుద్ధరించింది. అధికారుల సమష్టి కృషితో వేగంగా సాధారణ స్థితికి జనజీవనం వచ్చింది.

పదే పదే అవమానించడంతోనే
వైసీపీ నుంచి బయటకు వచ్చా: విజయసాయిరెడ్డి



గ్లోబల్ వార్త – తాడేపల్లి : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్‌ను తానుగా వదలివెళ్లలేదని, ఆ పార్టీ నుంచి తనను బయటకు గెంటేశారని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం తాడేపల్లిలో మీడియాతో విజయసాయి ండ్డి మాట్లా డారు. ఉద్దేశపూర్వకంగా పొమ్మనకుండా పొగబెట్టి, పదే పదే అవమానించడం వల్లే తాను బయటకు రావాల్సి వచ్చిందని తెలిపారు. సుమారు 70కు పైగా ఆయా ఘటనల్లో తనను అవమానించారని, ఇక భరించలేనటు వంటి పరిస్థితుల్లోనే వైసీపీకి రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నానని పేర్కొన్నారు.వైఎస్ ఏనాడూ అవమానించ లేదు.దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కానీ, ఆయన తండ్రి రాజారెడ్డి కానీ తనను ఏనాడూ అవమానించలేదని విజయసాయిరెడ్డి వ్యాఖ్యానించారు. కేవలం జగన్ రెడ్డి పాలనలోనే, ఇతరులు చెప్పే మాటలు విని తనను అవమానించారని అన్నారు. జగన్ కూడా అప్పుడప్పుడు తనను అవమానించారని చెప్పారు. ఎవరూ ఇన్ని అవమానాలు భరించకూడదన్నారు. స్థానిక ఎన్నికల్లో గుంటూరు, ప్రకాశం, అనంతపురం సహా రాయలసీమ జిల్లాల్లో జరిగిన ఘటనలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటివని చెప్పుకొచ్చారు.

మేము కూటమిలో ఉన్నామా లేదా?

గ్లోబల్ వార్త – ప్రొద్దుటూరు రూరల్(వైఎస్ఆర్ జిల్లా): కూటమిలో జనసేన భాగస్వామిగా ఉందా లేదా? పవన్‌కళ్యాణ్‌ను టీడీపీ నాయకులు తమ నేతగా భావిస్తున్నారా? అని జనసేన నాయకుడు మంచి శివకుమార్ ప్రశించారు. తాళ్లమాపురం ఎంపీటీసీ స్థానాన్ని జనసేనకు కేటాయించి, బీరం మౌనికను అధికారిక అభ్యర్థిగా నిలబెడితే.. టీడీపీ నాయకులు మాత్రం స్వతంత్ర అభ్యర్థి సిగినేని సుబ్బమ్మకు పసుపు కండువాలు వేసి మరీ ప్రచారం చేయడం దారుణమన్నారు. గత ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి విజయానికి జనసేన సైనికులు కష్టపడి 230 ఓట్ల మెజారిటీ తెచ్చారని గుర్తుచేశారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామానికి రూ.3.50 కోట్లు కేటాయించారని, దానికి కృతజ్ఞతగా ఈ సీటు గెలవాలని తాము భావిస్తే.. టీడీపీ నాయకులు మూలవారిపల్లెలో కొత్త వ్యక్తులతో రిగ్గింగ్‌కు పాల్పడ్డారని ఆరోపించారు. జనసేన బూత్ ఏజెంట్‌ను పోలీసులు బయటకు పంపారని, మహిళా ఓటర్లను అధికారులు బెదిరించారని మండిపడ్డారు. దీనిపై పోలీసు అధికారులకు, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూలవారిపల్లె బూత్‌లో రీపోలింగ్ జరపాలని డిమాండ్ చేస్తూ, ఈ అక్రమాలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని శివకుమార్ స్పష్టం చేశారు.

ఓటర్ల జాబితాలో పేరు లేదా?.. గుడ్ న్యూస్ చెప్పిన ఎన్నికల సంఘం..

ఓటర్ల జాబితాలో పేరు గల్లంతైన వారికి కేంద్ర ఎన్నికల సంఘం భారీ ఊరటనిచ్చింది. ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు లేకపోయినా.. తుది జాబితాలో చోటు దక్కించుకునేందుకు మరో అవకాశాన్ని కల్పించింది. ఈ మేరకు తెలుగు రాష్ట్రాలతో సహా మొత్తం ఏడు రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులకు (జఙూ) కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల సంఘం ఆదేశాలతో గైర్హాజరు, ఇల్లు మారడం, మరణం, డూప్లికేట్ ఓటరు ఐడీ వంటి కారణాలతో ఏఎస్‌డీడీ జాబితాలో పడి ఓటు గల్లంతైన వారికి ప్రయో జనం చేకూరనుంది.ఈ సందర్భంగా గైర్హాజరైన వారు, ఇల్లు మారినవారు, మరణించిన వారు, డూప్లికేట్ ఓటర్లుగా గుర్తించిన వారి జాబితాలను మరోసారి పరిశీలించాలని సీఈఓలను ఈసీ ఆదేశించింది. ఈ జాబితాలను పోలింగ్ బూత్‌లు, పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాల్లో మరోసారి ప్రదర్శించాలని సూచించింది. అలాగే, రాష్ట్ర పరిధిలోనే ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి నివాసం మార్చుకున్న ఓటర్లకు ఈసీ ప్రత్యేక అవకాశం కల్పించింది. అలాంటి వారు ఫారం-8 సమర్పించకుండానే ఎన్యూమరేషన్ ఫారం, చిరునామా ధ్రువీకరణ పత్రంతో ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించింది. దీనికి సంబంధించి పాత ఓటరు గుర్తింపు కార్డు (జూ×జ) నంబర్ ఆధారంగా జుజ×చీజు యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. దీంతో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండానే ఓటర్లు తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం లభించనుంది. మరోవైపు, ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో బూత్ లెవల్ అధికారులు రాజకీయ పార్టీల ఏజెంట్లతో కలిసి ఇంటింటికీ వెళ్లాలని ఈసీ స్పష్టం చేసింది. అర్హులైన ఓటర్ల నుంచి అవసరమైన ఫారాలను సేకరించి, వారి పేర్లు తుది జాబితాలో చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. మొత్తంగా, ముసాయిదా జాబితాలో పేరు కనిపించలేదని ఓటు హక్కుపై ఆశలు వదులుకోవాల్సిన అవసరం లేదని ఈసీ స్పష్టం చేసింది. అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పేర్లు తుది ఓటర్ల జాబితాలో ఉండేలా చూసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది.



సామాజిక సేవే లక్ష్యంగా స్నేహిత అమృత హస్తం

పులివెందుల, గ్లోబల్ వార్త

సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణానికి దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని సేవాసమితి అధ్యక్షులు రాజు పేర్కొన్నారు. లింగాల మండలం పార్నపల్లి గ్రామానికి చెందిన మోదుపల్లి వెంకటప్రసాద్ (మణికంఠ ఫర్టిలైజర్స్) సేవాభావంతో ముందుకు వచ్చి, సుమారు రూ.68 వేల విలువైన పెయింటింగ్ సామాగ్రిని సేవాసమితి నూతన భవన నిర్మాణానికి వితరణగా అందజేశారు. పులివెందుల పట్టణంలోని జగనన్న కాలనీకి వెళ్లే 100 అడుగుల రహదారి మార్గంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో నూతన భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌కు అవసరమైన పెయింటింగ్ పనుల నిమిత్తం సుమారు రూ.68 వేల విలువైన పెయింటింగ్ సామాగ్రిని శుక్రవారం నూతన భవనం వద్ద వెంకటప్రసాద్ స్వయంగా అందజేశారు. ఈ సామాగ్రిని సేవాసమితి అధ్యక్షులు రాజుకు అందించారు. ఈ సందర్భంగా సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉచిత విద్యా బోధన, నేత్రదాన అవగాహన, నేత్రసేకరణ కేంద్రం ద్వారా సేవలు, యువతకు నైపుణ్య శిక్షణ వంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు నూతన భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ భవనం పూర్తయితే సేవాసమితి కార్యాలయంతో పాటు ఉచిత విద్యా కార్యక్రమాలు, నేత్రసేకరణ కేంద్రం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉపయోగపడుతుందని వివరించారు. ఇలాంటి ప్రజోపయోగ భవన నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించడం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. మోదుపల్లి వెంకటప్రసాద్ అందించిన రూ.68 వేల విలువైన పెయింటింగ్ సామాగ్రి భవన నిర్మాణంలో మరో ముఖ్యమైన పనిని పూర్తి చేసేందుకు దోహదపడుతుందని, ఆయనకు సేవాసమితి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమకు చేతనైన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సభ్యులు, డాక్టర్ ఓబుల్ రెడ్డి, శివరాం రెడ్డి,సేవాసమితి సభ్యులు సురేష్, రాజా కళా నిలయం డాన్స్ మాస్టర్ రాజా, బండారు రాజు, మాల్యాద్రి,తదితరులు పాల్గొన్నారు.



ఏపీ యూత్ కాంగ్రెస్ జోన్-6 ఇన్‌చార్జ్‌గా మురతోటి విజయ్ కుమార్ నియామకం

ఐదు జిల్లాల బాధ్యతలు అప్పగింత




గ్లోబల్ వార్త-విజయవాడ: ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్‌లో సంస్థాగత బలోపేతానికి రాష్ట్ర నాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది. యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మురతోటి విజయ్ కుమార్‌ను జోన్-6 ఇన్‌చార్జ్‌గా నియమించింది. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పవన్ తేజ నాయుడు నూనె విడుదల చేసిన నియామక ఉత్తర్వుల్లో భాగంగా నెల్లూరు, తిరుపతి, ప్రకాశం, శ్రీ సత్య సాయి, అనంతపురం జిల్లాల బాధ్యతలను విజయ్ కుమార్‌కు అప్పగించారు.యూత్ కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, యువతను పార్టీ వైపు ఆకర్షించడం, యువజన సమస్యలపై పోరాటాలను విస్తృతం చేయడం వంటి బాధ్యతలను ఆయన నిర్వహించనున్నారు. జోన్-6 ఇన్‌చార్జ్‌గా నియామకం కావడం తో యూత్ కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు విజయ్ కుమార్‌కు అభినందనలు తెలియజేస్తున్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఐదు జిల్లాల్లో యువజన కాంగ్రెస్‌ను బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు .



అమరావతి మాక్ అసెంబ్లీ శిక్షణకు హిమశ్రీ ఎంపిక

గ్లోబల్ వార్త – పులివెందుల

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి 'స్టూడెంట్ అసెంబ్లీ' పోటీల్లో పులివెందుల బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్.హిమశ్రీ ప్రథమ స్థానం కైవసం చేసుకుంది.ఈ పోటీల్లో ఆమె మొత్తం 120 మార్కులు సాధించి విజేతగా నిలిచింది. గత ఏడాది నిర్వహించిన జాతీయ ఉపకార వేతనాల (ఎన్ఎమ్ఎమ్ఎస్) పరీక్షలో కూడా హిమశ్రీ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం విశేషం.?ఈ పోటీల్లో అహోబిలాపురం ఉన్నత పాఠశాల విద్యార్థి ఆర్.అఖిల్ ద్వితీయ స్థానంలో, అంకాలమ్మ గూడూరు పాఠశాల విద్యార్థిని ఏ.యశ్మిత తృతీయ స్థానంలో నిలిచినట్లు కార్యక్రమ నిర్వాహకులు రవిచంద్రారెడ్డి,సెల్వరాజ్ తెలిపారు.?ఎంపికైన విద్యార్థులు త్వరలో జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రత్యేక శిక్షణ తరగతులకు హాజరవుతారని నిర్వాహకులు పేర్కొన్నారు. శిక్షణ అనంతరం వీరిలో ప్రతిభ కనబరిచిన ఒక విద్యార్థి అమరావతిలో జరిగే రాష్ట్ర స్థాయి మాక్ అసెంబ్లీలో పులివెందుల నియోజక వర్గ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తారని వివరించారు.విద్యార్థుల ప్రతిభ పట్ల సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



కడప జిల్లా జడ్పీ చైర్మన్ రాజేష్ రెడ్డికి ఇక లాంచనమేనా..!

గ్లోబల్ వార్త – కడప

జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడి కానున్న నేపథ్యంలో జిల్లా జడ్పీ చైర్మన్ పదవిపై ప్రజల్లో ఆసక్తి నెలకొంది. శుక్రవారం జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి జమ్మలమడుగు మండలంలో జడ్పిటిసి ఏక గ్రీవంగా ఎన్నికైన చదిపిరాళ్ల రాజేష్ రెడ్డి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో భేటీ అయ్యారు. బిజెపి అధిష్టానం నుండి రాజేష్ రెడ్డి కి జడ్పీ చైర్మన్ పదవి పై గ్రీన్ సిగ్నల్ లభించినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయి తినిపించడంతో ఆది అనుచర వర్గాల్లో చర్చ ఊపందుకుంది.దీంతో జిల్లా జడ్పీ చైర్మన్ అభ్యర్థిగా రాజేష్ రెడ్డిని ప్రకటించే అవకాశం అధికంగా ఉన్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో రాజేష్ రెడ్డి జిల్లా జడ్పీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం ఇకలాంచనమే అనే చర్చ జిల్లాలో ఊపందుకుంది.

అమిత్- మెగా దోస్తానా?!

(మొదటి పేజీ తరువాయి)

1988లో ఫోన్ ట్యాపింగ్ కేసులో

తాజా ఘట్టాలకు వస్తే మాజీ ప్రధాని దేవెగౌడ కుమారుడు, మనవలైన రేవణ్ణ, ప్రజ్వల్ రేవణ్ణలు మహిళలపై అత్యాచారాలకు పాల్పడిన కేసుల వీడియోలు వారిని జైలుపాలు చేశాయి. అదలా వుంటే మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్య తనపై స్ట్రింగ్ ఆపరేషన్ జరిగిందని ఆరోపించి మరో సంచలనం సృష్టించారు. ఇందుకు కారణమైన మహిళా కాంగ్రెస్ నేత కృపా ఆల్వాను ఆరేళ్లపాటు బహిష్కరించారు. ఈ సమయంలోనే ఇప్పటి ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్‌పై కేంద్రమంత్రి కుమారస్వామి గౌడ మరో స్ట్రింగ్ ఆపరేషన్ ఆరోపణ చేశారు. తమ కుటుంబ సభ్యులను ఇరికించే ఆపరేషన్ డి.కె చేయించాడని కుమారస్వామి అన్నారు. తీరా చూస్తే ఈ ఆరోపణకు ఆధారమైన వ్యక్తి నేరుగా కుమార స్వామి ఇంటి నుంచే ఆపరేట్ చేశాడని, ఇప్పుడు కేరళ పోలీసులు ఆధారాలు దొరికాయంటున్నారు. ఇది కాంగ్రెస్ కుట్ర అనీ తనను ఎక్కడకు విచారణకు పిలిచినా వస్తానని కుమారస్వాముల ఉవాచ. అతన్ని కుట్రతోనే తన నివాసానికి పంపించారని ప్రత్యారోపణ చేస్తున్నారు. ఇదంతా మహా వింత వ్యవహారంగా లేదూ? ఆలస్య జీవుల అసలు బుద్ధి వివాహాలు, వేడుకలూ, సభలూ సమావేశాలు.. ఏవైనా సరే బుద్ధిగా ముందే వచ్చి కూర్చునే వారుంటారు. ఆఖరి నిముషంలో హడావుడిగా చేరుకునే వారుంటారు. కాస్త అటూ ఇటుగా ఆలస్యంగా వచ్చి కలిసేవారుంటారు. అందరికీ అనుభవైక వేద్యమైన విషయమే కదా. కాల పాలన అనబడే పంక్చువాలిటీ గురించి ఎప్పుడూ చెబుతున్నా ఇది మారదు. క్రమశిక్షణ, పద్ధతులు పాటించడం వంటివి అలా వుంచి అసలు ఇలా ఎందుకు జరుగుతుంది? సమయానికన్నా ముందే వచ్చేవారు ఆలస్యంగా వచ్చేవారి స్వభావాలెలా వుంటాయని పరిశోధకులు అధ్యయనం చేసి ఆసక్తికరమైన విషయాలే తేల్చారు. తొందరగా వచ్చిన వారు అన్నీ తెలుసుకుంటూ ఏం చేయాలి చెప్పాలి అని సిద్ధమైపోతారట. ఆలస్యమైన వారు సమయానికి చేరుకుంటామా లేదా ఈ లోగా ఏమైపోతుందని ఆలోచిస్తూ ఏమైనా వీలుంటే కాగితాలు చూస్తూ వస్తారట. ఏతావాతా ఉభయులూ ఒకే విధంగా వ్యవహరిస్తారన్నది ఈ పరిశోధన సారాంశం. అయితే కొంతమంది ముందు రావడానికి, మరికొందరు తీరిగ్గా రావడానికి స్వభావంలో ఒక కారణం వుంటుంది. ఏది, ఏమిటి, ఎవరు ఇవన్నీ ముందే లోతుగా తెలుసుకుని సిద్ధంగా వుండాలనేవారు నిర్ణీత సమయం కన్నా ముందే వస్తారట. ఏదైనా ఎలాగో చేయొచ్చు, చూడొచ్చు అనుకునేవారు ఆలస్యంగా వస్తారట. మొదటి తరహా వారు అనిశ్చితిని ఏమాత్రం సహించలేరు గనక అన్నీ స్పష్టంగా తెలిసి వుండాలను కుంటారు. ఏదో ఒకటి జరుగుతుంది ఎలాగో చేసేయొచ్చు అనుకునేవారు ఇంకా చెప్పాలంటే అనిశ్చితి గురించి పెద్ద బెంగలేని వారు ఆలస్యం చేస్తుంటారట. ఇంతకూ ముందే వచ్చేవారు బాధ్యతాయుతమైన వారనీ, ఆలస్యంగా వచ్చేవారు నిర్లక్ష్య జీవులనీ నిర్ధారణ చేయలేమన్నది ఈ అధ్యయనం సారాంశం. పైగా వారి వారి నేపథ్యాలు బాధ్యతలూ కూడా ఇందుకు కారణమవుతుంటాయి. ఉన్నది ఉన్న ఫలాన వదిలేసి వచ్చేవారు ఎప్పుడైనా బయలుదేరతారు. అలాగాక పని ఒక కొలిక్కి తెచ్చి ఇవ్వాలనుకునేవారు లేదా ఇతరుల సమస్యలకు కూడా స్పందించేవారు ఆలస్యం చేసుకుంటారట. ఇంత కథ వుంది మరి. అయినా నథింగ్ ఈజ్ టూ లేట్ అంటారు కదా.. ఏదీ మరీ ఆలస్యమైనట్టు కాదు. బెటర్ లేట్ దేన్ నెవర్. ఆలస్యంగానైనా జరిగితే మంచిదంటూ పనిలో దిగిపోతుంటారు. సమయపాలన కథాకమామిషు ఇది.

జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్



గ్లోబల్ వార్త – కొత్తచెరువు

శ్రీ సత్యసాయి జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఏ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కొత్తచెరువులోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కౌంటింగ్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణ తరగతులకు జిల్లా కలెక్టర్ హాజరై, శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 7వ తేదీన (శనివారం) నిర్వహించనున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియలో విధులు నిర్వహించే సిబ్బంది తమ బాధ్యతలను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. కౌంటింగ్‌లో ప్రతి దశను నిబంధనల ప్రకారం చేపట్టాలని, ఓట్ల లెక్కింపులో పారదర్శకత, కచ్చితత్వం పాటించాలని తెలిపారు. కౌంటింగ్ సిబ్బంది తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా పూర్తయ్యేలా సహకరించాలని కలెక్టర్ ఆదేశించారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపును విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

శాంతిపురం కేసు కొట్టివేత.. 29 మంది టీడీపీ నేతలకు ఊరట

గ్లోబల్ వార్త – చిత్తూరు : శాంతిపురం కేసులో టీడీపీ నేతలకు భారీ ఊరట లభించింది. శాంతిపురం కేసును కొట్టివేస్తూ కుప్పం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డితో పాటు 28 మంది టీడీపీ నాయకులకు ఊరట లభించినట్లైంది. 2021లో రైతుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ధర్నాకు సంబంధించి కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. రాళ్లబుదుగూరు పోలీస్ స్టేషన్‌లో సీసీ నంబర్ 220/2022 కింద కేసు నమోదు అవగా.. ఈ కేసులో ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి ఏ-1 నిందితుడిగా ఉన్నారు. నిందితుల్లో పి.మనోహర్, పి.ఎస్. మునిరత్నం, గౌనివారి శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.ఈ కేసుకు సంబంధిం చి ఈరోజు (శుక్రవారం) కుప్పం కోర్టుకు ఎమ్మెల్యే సహా టీడీపీ నాయకులు హాజరయ్యారు. సుదీర్ఘ విచారణ అనంతరం కేసును కొట్టివేస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించడంతో టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. కోర్టు ప్రాంగణం వద్ద స్వీట్లు పిణీ చేస్తూ సంబరాలు చేసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజకీయ కక్షతో తప్పుడు కేసులు పెట్టారని, న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి వ్యాఖ్యానించారు.

ఓటు హక్కును కాలరాశారు

(మొదటి పేజీ తరువాయి)

సంబేపల్లె మండలంలో నాయకులకు ఫోన్లు చేసి బెదిరింపులు.. ఇళ్లపై దాడులు.. వాహనాల ధ్వంసం!

సంబేపల్లె మండలంలో మాత్రం పార్టీ కోసం, ప్రజల కోసం పోరాటం చేయాలనే పట్టుదలతో వైఎస్ఆర్ సీపీ జెడ్పీటీసీ అభ్యర్థి ఆవుల నాగశ్రీ లక్ష్మి, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నో ఆటంకాలను ఎదుర్కొం టూ ఎన్నికల బరిలో నిలిచారని తెలిపారు. అయితే అధికార పార్టీ నాయకులు మండలంలోని ప్రతి నాయకుడికీ వ్యక్తిగతంగా ఫోన్లు చేసి దూషణలకు దిగుతూ, బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. గుణ్ణికుంట్ల మాజీ సర్పంచ్ దండు నాగభూషణ్ రెడ్డి ఇంటిపై రాళ్లు వేయడంతో పాటు ఆయన వాహనాలను ధ్వంసం చేశారని, ఈ ఘటనలతో స్థానిక ప్రజల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయని అన్నారు.ఒకవైపు ప్రజాస్వామ్యబద్ధంగా ఓట్లు అడగాల్సిన ఎన్నికల్లో, మరోవైపు ఓటు అడగొద్దు.. ప్రజల మద్దతు కోరొద్దు.. ఓటు అడిగితే మనకే నష్టం జరుగుతుందంటూ కూటమి నేతలే బహిరంగ సభల్లో వ్యాఖ్యానించడం వారి ఎన్నికల వైఖరిని తెలియ జేస్తోందని విమర్శించారు. బహిరంగ సభల్లో అలా చెప్పి, క్షేత్రస్థాయిలో మాత్రం సంబేపల్లె మండలం లోని ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ దౌర్జన్యాలు, అక్రమాలు, బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు.

ప్రతి బూత్ వద్ద వంద మందికి పైగా రౌడీ మూకలు.. ఓటర్లను అడ్డుకుని రిగ్గింగ్!

సంబేపల్లె మండలంలో జరిగిన ఎన్నికల తీరుపై శ్రీకాంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రతి పోలింగ్ బూత్ వద్ద వంద మందికి పైగా రౌడీ మూకలను మోహరించి, సామాన్య ఓటర్లను పోలింగ్ కేంద్రాల్లోకి రానీయకుండా అడ్డుకున్నారని అన్నారు. స్థానిక నాయకులను భయభ్రాంతులకు గురిచేసి బూతుల వద్దకు రాకుండా చేశారని, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసే పరిస్థితిని పూర్తిగా దెబ్బతీసి ఏకపక్షంగా రిగ్గింగ్‌కు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ప్రజల అభిప్రాయాన్ని ప్రతిబింబించాల్సిన పోలింగ్ ప్రక్రియను తమకు అనుకూలంగా మలుచుకునేందుకు విచ్చలవిడిగా అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు.

జెడ్పీటీసీ అభ్యర్థి కుటుంబ సభ్యులపైనా దాడులు!

సంబేపల్లె జెడ్పీటీసీ అభ్యర్థి ఆవుల నాగశ్రీ లక్ష్మి కుటుంబ సభ్యులను దేవపట్ల గ్రామంలో పోలింగ్ ఏజెంట్లుగా నియమిస్తే వారిపై కూడా దాడులకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ఒక అభ్యర్థి తన తరఫున పోలింగ్ ఏజెంట్లను నియమించుకునే స్వేచ్ఛ కూడా లేకుండా భయపెట్టడం, దాడులకు దిగడం ఎంతటి దారుణమని ప్రశ్నించారు. దేవపట్ల, నాగిరెడ్డిగారిపల్లె గ్రామ పంచాయతీల్లో అధికార పార్టీ నాయకులు దాడులకు పాల్పడుతున్నప్పటికీ, అక్కడి ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కొంతమేర లభించిందన్నారు. ఆ రెండు గ్రామాలు మినహా మిగిలిన గ్రామాల్లో అధికార పార్టీ నాయకులు బరితెగించి ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు రానీయకుండా అడ్డుకుంటూ విచ్చలవిడిగా దౌర్జన్యాలకు పాల్పడ్డారని విమర్శించారు.

రక్షణ కల్పించాల్సిన పోలీసులే రౌడీ మూకలకు రక్షణగా,తోడుగా నిలిచారు!

ఈ ఎన్నికల వ్యవహారంలో అన్నింటికంటే సిగ్గుపడాల్సిన అంశం పోలీసుల వ్యవహారశైలేనని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు, ఓటర్లకు, అభ్యర్థులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు తమ బాధ్యతను విస్మరించి రౌడీ మూకలకు అండగా నిలిచారని ఆరోపించారు. దాడులకు పాల్పడు తున్న వారిని ప్రశ్నించకుండా, పోలింగ్ కేంద్రాల్లోకి చొరబడకుండా కట్టడి చేయకుండా, కనీసం వారిని హెచ్చరించకుండా వ్యవహరించడం ఏమిటని నిలదీశారు. శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన పోలీసులే ఒకవైపు నిలబడి వ్యవహరిస్తే సామాన్య ప్రజలకు న్యాయం ఎక్కడ లభిస్తుందని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించి ఓటర్లకు భద్రత కల్పించాల్సిన యంత్రాంగం ఇలా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా మిగిలిపోతుందన్నారు.

హైకోర్టు ఉత్తర్వులు ఉన్నా.. ఇతర ప్రాంతాల నుంచి వ్యక్తుల తరలింపు!

హైకోర్టు ఉత్తర్వుల్లో బయట వ్యక్తులు ఎవరూ మండలంలో ఉండకూడదని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, ఆ ఆదేశాలను సైతం పట్టించుకోకుండా వ్యవహరించారన్నారు. స్థానికంగా ఉన్న ప్రజలు, నాయకులు వైఎస్ఆర్ సీపీకి అభిమానంగా ఓటు వేస్తారనే భయంతో స్థానిక నాయకులను నమ్మకుండా, కొందరు వ్యక్తుల చిల్లర రాజకీయాల ప్రోద్భలంతో ఇతర ప్రాంతాల నుంచి వ్యక్తులను తీసుకొచ్చారని విమర్శించారు. కోర్టు ఆదేశాల స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తూ, స్థానికేతరులను రంగంలోకి దించి ఎన్నికల వాతావరణాన్ని ప్రభావితం చేశారని ఆరోపించారు. ప్రజల ఓటు హక్కును అడ్డుకుని, భయభ్రాంతులకు గురిచేసి, ఎన్నికల ప్రక్రియను ఏకపక్షంగా మార్చడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి అపహాస్యం చేశారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ఇలాంటి ఎన్నికలు జరిగితే ఏమిటి? జరగకపోతే ఏమిటి?

సంబేపల్లె, చిన్నమండెం మండలాల్లో చోటుచేసుకున్న పరిణామాలు అత్యంత దురదృష్టకరమని, ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమైనవని గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆవేదన, ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు తమకు నచ్చిన అభ్యర్థికి స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశం లేకుండా చేసి, ఓటర్లను భయపెట్టి, పోలింగ్ కేంద్రాల వద్ద దౌర్జన్యాలకు పాల్పడి నిర్వహించే ఎన్నికలకు అసలు అర్థం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి, స్వేచ్ఛాయుత వాతావరణం, పారదర్శకత అన్నవి పూర్తిగా కొరవడ్డాయని అన్నారు. ఎన్ని ఓట్లు పోలయ్యాయి, ఎంత మెజారిటీ వచ్చింది, ఎవరు గెలిచారనే లెక్కలు ప్రకటించుకోవడం మాత్రమే ఎన్నికల ప్రజాస్వామ్యం కాదని, ప్రతి ఓటరు ఎలాంటి భయం, ఒత్తిడి, ప్రలోభాలకు గురికాకుండా తనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసే స్వేచ్ఛ కలిగి ఉండటమే అసలైన ప్రజాస్వామ్యమని స్పష్టం చేశారు. ప్రస్తుత ఎన్నికల తీరును చూస్తుంటే ప్రజల స్వేచ్ఛా తీర్పుతో కాకుండా, ఎన్ని ఓట్లు పోలయ్యాయని, ఎంత మెజారిటీ వచ్చిందని తమకు అనుకూలంగా లెక్కలు రాసుకున్నట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. ఈ తరహాలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు ప్రజల్లో విలువ ఉండదని, వాళ్లకుప్రభుత్వ పరంగా నిర్ణయాలు తీసుకునే హక్కుకూడా ఉండదన్నారు. ప్రజల అభిప్రాయాన్ని ప్రతిబింబించని, ఓటర్లకు స్వేచ్ఛను కల్పించని ఎన్నికల ప్రక్రియ ప్రజాస్వామ్యానికి ఎలా ప్రతీక అవు తుం దని ప్రశ్నిస్తూ, సంబేపల్లె, చిన్నమండెం మండలాల్లో జరిగిన పరిణామాలు ప్రజాస్వామ్య వ్యవస్థపై తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.

విద్యార్థుల జ్వరాలపై ఆందోళన చెందొద్దు.. మెరుగైన వైద్యం అందిస్తాం: మంత్రి సత్యకుమార్

గ్లోబల్ వార్త – పార్వతీపురం



పార్వతీపురం మన్యం జిల్లా శివన్నపేట గురుకులంలో విద్యార్థుల జ్వరాలపై ఆంధ్రప్రదేశ్ మంత్రి సత్యకుమార్ ఆరా తీశారు. ఈరోజు (శుక్రవారం) హెల్త్ డైరెక్టర్, జిల్లా అధికారులతో మాట్లాడిన మంత్రి.. గురుకులంలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని వెల్లడించారు. గురుకులంలో మొత్తం 71 మందికి జ్వరాలు రాగా.. ఇప్పటికే 30 మంది విద్యార్థులు పూర్తిగా కోలుకున్నట్లు సమాచారం ఉందని తెలిపారు. 516 మంది విద్యార్థులకు ర్యాపిడ్ పరీక్షలు చేయగా.. కేవలం ఒకరికి మాత్రమే మలేరియా పాజిటివ్, మిగతా అందరికీ నెగెటివ్ వచ్చిందని చెప్పుకొచ్చారు.ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశాం. ప్రస్తుతం 38 మందిని ప్రత్యేకంగా వైద్యుల సంరక్షణలో ఉంచినట్లు మంత్రి వివరించారు. కురుపాం సీహెచ్‌సీలో మరో ముగ్గురు విద్యార్థులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల కోసం గురుకులంలో జనరల్ మెడిసిన్, పిల్లల వైద్య నిపుణులతో ప్రత్యేకంగా వైద్య శిబిరం ఏర్పాటు చేశామని అన్నారు. విద్యార్థులకు సోకి నవి తుఫాన్ అనంతర వైరల్ జ్వరాలేనని వైద్య నిపుణులు ప్రాథమిక అంచనా వేశారన్నారు.

అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలి..

44 మంది విద్యార్థులకు రక్తపరీక్షలు చేయగా ఫలితాలు సాధారణంగా వచ్చాయని.. ల్యాబ్‌కు విద్యార్థుల రక్త నమూనాలు చేరాయని వెల్లడించారు. పరీక్ష నిమిత్తం ల్యాబ్‌కు మూడు తాగు నీటి వనరుల నమూనాలను పంపినట్లు మంత్రికి అధికారులు వివరించారు. జ్వర లక్షణాలు సాధారణ స్థాయిలోనే ఉన్నాయని.. అయినా అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని మంత్రి సత్యకుమార్ ఆదేశాలు జారీ చేశారు

ఏపీలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల రీ పోలింగ్.. కర్నూలు జిల్లాలో అత్యధిక ఓటింగ్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల రీ పోలింగ్ ప్రక్రియ ఈరోజు (శుక్రవారం) కొనసాగుతోంది. ఏపీవ్యాప్తంగా మొత్తం 211 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ జరుగుతోంది. ఇవాళ మధ్యాహ్నం 1 గంట వరకు సగటున 41.74 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 9 గంటలకు 12.56 శాతం, ఉదయం 11 గంటలకు 26.95 శాతంగా పోలింగ్ రికార్డైంది అత్యధికంగా కర్నూలు జిల్లా కోసిగి, అర్లబండలో 53.35 శాతం పోలింగ్ నమోదైంది. మార్కాపురం జిల్లా పుల్లలచెరువు, గంగవరంలో 51.19 శాతం పోలింగ్ శాతం రికార్డు అయింది. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురంలో 49.9 శాతం, పల్నాడు జిల్లా క్రోసూరు, అందుకూరులో 39.37 శాతం, అనంతపురం జిల్లా కుడేరు, మరుట్లలో 39.29 శాతం, ఏలూరు జిల్లా జీలుగుమిల్లి, పోలవరం, వేలేరుపాడులో 32.23 శాతం పోలింగ్ నమోదు అయింది. అత్యల్పంగా శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం, పొన్నంలో 26.82 శాతం పోలింగ్ రికార్డు అయింది.

చీరాలలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్

మరోవైపు, బాపట్ల జిల్లాలోని చీరాలలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. 20 వార్డుల్లో ఫలితాలను ఎన్నికల అధికారులు ప్రకటించారు. టీడీపీ – 13, వైసీపీ-3, కాంగ్రెస్ -4 వార్డులు వచ్చాయి. తెలుగుదేశం పార్టీ మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థి హనీ స్పందన 2,900ఓట్లమెజారిటీలో ఉన్నారు.

గన్నవరంలో కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

కృష్ణా జిల్లాలోని గన్నవరంలో కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పరిశీలించారు. గన్నవరం సెయింట్ జాన్స్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలోని కౌంటింగ్ అధికారులకు స్వయంగా శిక్షణ సూచనలను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చేశారు.

కడప జడ్పీ ఛైర్మన్ గా పుత్తా నరసింహా రెడ్డి పేరు ఖరారు?

ఒకటి రెండు రోజుల్లో అధికారికంగా ప్రకటించనున్న అధిష్టానం..

జడ్పీ ఛైర్మన్ పదవిని ఆశించిన బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సోదరుని కుమారుడు రాజేష్ రెడ్డి.. పెద్దాయనగా ముద్ర వేసుకున్న పుత్తా నరసింహా రెడ్డి కి జడ్పీ ఛైర్మన్ పగ్గాలు అప్పగించి పార్టీని జిల్లాలో బలపరిచే దిశగా అడుగులు వేయాలని అధిష్టానం యోచన..అన్ని విధాలా అందరినీ కలుపుకొని పో యే స్వభావం ఉన్న పుత్తాకే జడ్పీఛైర్మన్ పదవిఇస్తే మంచిదన్న అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం..



అమ్మ చౌడమాంబ కరుణించవమ్మ



పులివెందుల గ్లోబల్ వార్త

పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శుక్రవారము పురస్కరించుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పంచామృతాభిషేకం,కుంకుమార్చన, మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం విశేష అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు, అమ్మవారిని దర్శించిన వారికి సకల నరఘోష తొలగి జన,ధన ఆకర్షణ శక్తి పెరుగుతుంది అని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయున ఉదయం 10.30 నిమిషములకు రాహుకాల పూజలు నిర్వహించారు. ఈ సందర్భము గా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ కష్టాలలో ఉన్నపుడు శుక్రవారము లేదా పౌర్ణమి అమావాస్య రోజున 108 ప్రదక్షిణములు చేసి అమ్మని వేడుకుంటే కష్టాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకము,.ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

గ్లోబల్ వార్త – కడప: జ్యుడీషియల్ అధికారుల ఆరోగ్య భరోసా పథకం పై రూపొందించిన అవగాహన పోస్టర్‌ను గౌరవనీయులైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ జి. రామ గోపాల్ తన ఛాంబర్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయాధికారుల ఆరోగ్య భద్రత, వైద్య సదుపాయాలు, సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకం ఉద్దేశాలు, ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో గౌరవ సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రోద్దీన్ వారు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి యుగంధర్, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఓటమి వచ్చినా వెనక్కి తగ్గేది లేదు

మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి

గ్లోబల్ వార్త – కడప మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి శ్రీమతి బండి దీప్తి రెడ్డికి మద్దతుగా నిలిచి, ఎన్నికల పోరాటంలో అండగా ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్పొరేటర్ అభ్యర్థులు, మహిళా నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, నగర ప్రజలందరికీ మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి , వైఎస్ అవినాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజద్ బాషా, మాజీ ఆర్టీసీ ఛైర్మన్ దుగాయపల్లి మల్లికార్జున రెడ్డి, మాజీ జడ్పీ ఛైర్మన్ కే. సురేష్ బాబు, కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ నరేన్ రామానుజుల రెడ్డి, మాజీ మేయర్ పాకా సురేష్‌కుమార్, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, జిల్లా జగదీశ్వర్ రెడ్డి, మాసీమా బాబు, పులి సునీల్‌కుమార్, నాలుగు జోన్ల అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి , ఐస్‌క్రీమ్ రవి, నాగ మల్లారెడ్డి , ఇలియాస్, రాణా ప్రతాప్, దాసరి శివ, పోల్దాస్ కృష్ణమూర్తి, తోట కృష్ణ, మైనారిటీ నాయకులు డా. సోహెల్, సుభాన్ భాషా, మాజీ టీటీడీ బోర్డు సభ్యులు యాన దయ్య, టి.పి. వెంకట సుబ్బమ్మ, పత్తి రాజేశ్వరి , బండి మరియనాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కష్ట సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచి, ధైర్యాన్ని నింపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ జేశారు.

విజయం సాధించిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు అభినందనలు

ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ వీరోచితంగా పోరాడి 33వ డివిజన్‌లో దేవి రెడ్డి సంధ్యారాణి, 46వ డివిజన్‌లో జమీల్ విజయం సాధించి వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొంటూ వారిద్దరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. కడప నగరంలోని 66 డివిజన్లలో పోటీ చేసిన పార్టీ అభ్యర్థులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు ఎన్నికల సమయంలో అందించిన సహకారం, మద్దతు, కృషిని ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ పాదాభివందనాలు తెలిపారు.

కష్టాలు ఎదురైనా వెనక్కి తగ్గని పోరాటం

కడప నగర ప్రజలు డబ్బు, ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా ముందుకొచ్చి బండి దీప్తి రెడ్డికి వేలాది ఓట్లు వేసి తమ మద్దతును తెలియజేశారని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలు తమ ఓట్ల రూపంలో స్పందించారని పేర్కొన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఎన్నికల ఫలితం ఎలా ఉన్నప్పటికీ బండి దీప్తి రెడ్డికి పార్టీలకు అతీతంగా లభించిన ప్రజా మద్దతు తమకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. ఈ మద్దతును ఒక నైతిక విజయంగా భావిస్తున్నామని స్పష్టం చేశారు.

ప్రజలకు ఏ అవసరం వచ్చినా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, పార్టీ నాయకులు, 66 డివిజన్ల అభ్యర్థులు, కార్యకర్తల సమన్వయంతో కడప నగర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని వెల్లడించారు. గెలుపు ఓటములు తాత్కాలికం.. ప్రజలతో ఉన్న అనుబంధం శాశ్వతం. అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలపై పోరాడటమే తమ లక్ష్యమని మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి పేర్కొన్నారు.

జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్టమైన పోలీసు భద్రత...

సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిరంతర నిఘా...
విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులకు అనుమతి లేదు
జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్


గ్లోబల్ వార్త – శ్రీ సత్యసాయి జిల్లా



జిల్లా వ్యాప్తంగా శనివారం జరగనున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల పోలీసు భద్రత ఏర్పాటు చేయడంతో పాటు, సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా కేంద్రాలు, పరిసర ప్రాంతాలపై నిరంతర నిఘా కొనసాగిస్తామన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు పికెట్లు ఏర్పాటు చేసి విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేందుకు ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్స్‌ను సిద్ధంగా ఉన్నాయన్నారు

విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించరాదు..

ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు, వారి మద్దతుదారులు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పోలీస్ యాక్ట్ సెక్షన్ 30, బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 అమలులో ఉంటాయని, నిబంధనలకు విరుద్ధంగా గుంపులుగా సంచరించడం, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని తెలిపారు.సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు, తప్పుడు ప్రచారాలు, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే పోస్టులు పెట్టడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కవ్వింపు చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినా, శాంతిభద్రతలకు భంగం కలిగించినా బాధ్యులపై కఠినమైన కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయ్యేందుకు రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



గాయత్రి - రామ్ నాయక్ నిశ్చితార్థం

పులివెందుల రూరల్ హైదరాబాద్, గ్లోబల్ వార్త

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కుమార్తె గాయత్రి – రామ్ నాయక్ ల నిశ్చితార్థ వేడుక హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని జూబ్లీ కన్వెన్షన్ లో ఘనంగా జరిగింది. శుక్రవారం, ఉదయం 9:45 గంటలకు జరిగిన ఈ వేడుకకు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. ఈ వేడుకలో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హర్ష వర్ధన్ రెడ్డి, ఆలగడ్డ సూరి తదితరులు పాల్గొని నూతన జంటకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన జంట వైవాహిక జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. వేడుకకు విచ్చేసిన అతిథులందరికీ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు.

జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఐదు రెవెన్యూ డివిజన్లలో కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు ..... జిల్లా కలెక్టర్

గ్లోబల్ వార్త – కడప : జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించిన కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ఇందులో భాగంగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఐదు రెవెన్యూ డివిజన్లలో కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. బద్వేల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని బి.కోడూరు, మైదుకూరు, శ్రీ అవదూత కాశీ నాయన, బి. మటం, గోపవరం, కలసపాడు, పోరు మామిళ్ల మండలాలకు సంబంధించి బద్వేల్‌లోని అంబేద్కర్ గురుకులాన్ని కేంద్రంలో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ పరిధిలోని మైలవరం, దువ్వూరు, పెద్దముడియం, ప్రొద్దుటూరు మండలాలకు సంబంధించి జమ్మలమడుగులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కడప రెవెన్యూ డివిజన్ పరిధి లోని సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలకు సంబంధించి కడపలోని మౌలానా ఆజాద్ ఉర్దూ విశ్వవిద్యాలయం పాలటెక్నిక్ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పులివెందుల రెవెన్యూ డివిజన్ పరిధిలోని లింగాల, పులివెందుల, వేముల, వేంపల్లె మండలాలకు సంబంధించి పులివెందులలోని రమనప్ప సత్రం, జడ్ .పి హై స్కూల్ లో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాజంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని నందలూరు, రాజంపేట, టి.సుండుపల్లి, వీరబల్లి మండలాలకు సంబంధించి రాజంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మీర్‌పేట్ డబుల్ మర్డర్ కేసు ఛేదించిన పోలీసులు.. నిందితుడి అరెస్ట్

గ్లోబల్ వార్త – హైదరాబాద్

మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన డబుల్ మర్డర్ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసుకు సంబంధించి నిందితుడు మహమ్మద్ సిద్ధిఖీని అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి కత్తి, వ్యాగన్–ఆర్ కారు, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 4న అత్తంటికి వెళ్లిన సిద్ధిఖీ.. అత్త, బావమరిది మహమ్మద్ యూసుఫ్‌పై దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో నిందితుడి అత్త నిరంజన్ బీ, బావమరిది యూసుఫ్ అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే తీవ్రంగా గాయ పడిన బావమరది భార్య మహమ్మద్ రేష్మా (39) ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందు తోంది. భార్య కుటుంబంతో తలెత్తిన వివాదాలే హత్యలకు కారణంగా పోలీసులు గుర్తించారు. పెద్దల ముందు అవమానించారనే కక్షతో ముగ్గురిని హత్య చేసేందుకు నిందితుడు కుట్రకు ప్లాన్ చేసినట్టు విచారణలో బయటపడింది.

కాగా.. షరీఫ్‌నగర్‌కు చెందిన భార్యాభర్తలు షేక్ మహమ్మద్ సిద్దిఖీ, నూర్ బేగం మధ్య కొద్దిరోజులుగా గొడవలు జరుగుతున్నాయి. తరచూ భర్త గొడవపడు తుండటంతో ఈనెల 4న నూర్ బేగం పుట్టింటికి వెళ్లింది. అదే రోజు ఉదయం తన భర్తతో తమకు ప్రాణహానీ ఉందంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సాయంత్రం సమయంలో అత్తింటికి చేరుకున్న సిద్ధిఖీ.. కత్తితో అత్త, బావమరది, బావమరిది భార్యపై విచారక్షణారహితంగా దాడి చేశాడు. దీంతో తీవ్రంగా గాయపడిన అత్త, బావమరిది అక్కడికక్కడే మృతిచెందగా.. బావమరది భార్యను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన స్థానికంగా సంచలనం రేపింది.

వైసీపీకి పోటీ చేసే సత్తా లేదు

బీద రవిచంద్ర



గ్లోబల్ వార్త – నెల్లూరు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఎమ్మెల్సీ, నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు బీద రవిచంద్ర తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లా డుతూ.. ప్రతిపక్ష నేతగా చెప్పుకునే ప్రతిపక్ష హోదా లేని వైసీపీ అధ్యక్షుడు జగన్.. స్థానిక సంస్థల ఎన్ని కల్లో ఓటు వేయలేదన్నారు. పోటీచేసే సత్తాలేక.. వైసీపీ నేతలు తప్పులతో నామినేషన్లు వేశారని విమ ర్శించారు. దమ్ము, ధైర్యం లేక పారిపోయి తమ పై విమర్శలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కూటమి పార్టీలతోనే అభివృద్ధి, సంక్షేమమని ప్రజలు భావిస్తు న్నారని తెలిపారు. అందుకే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూటమి పార్టీల నేతలకు ప్రజలు మద్దతు ఇస్తున్నారని చెప్పారు. మున్సిపాల్టీల కంటే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో ఫలితాలు సాధించ బోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఒన్ మినిట్ వీడియోలతో సోషల్ మీడియాలో విషప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్సీ మండి పడ్డారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మంత్రి నారాయణపై లేనిపోని విమర్శలు చేశారని... ఆయా డివిజన్లలో ఎవరు గెలిచారని ప్రశ్నించారు. 'పెట్రోల్ బాంబులు ఎవరు వేశారు. కత్తులతో తరిమింది ఎవరు' అంటూ నిలదీశారు. వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి స్వయంగా కారుతో టీడీపీ కార్యకర్తలని చంపేయబోయారని... ఆ సమయంలో ఎదురు తిరగరా అంటూ నిలదీశారు. వైసీపీ చెప్పే అబద్ధాలను ప్రజలు ఎవరూ నమ్మలేదని.. కూటమి నేతల నాయకత్వాన్ని నమ్మారని ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో కల్తీ పాల తయారీ గుట్టురట్టు.. 100 లీటర్ల సీజ్

గ్లోబల్ వార్త – హైదరాబాద్

భాగ్యనగరంలో కల్తీ పాల తయారీ కలకలం రేపుతోంది. కల్తీ పాలను తయారు చేస్తున్నట్లు పక్కా సమాచారంతో సదరు కేంద్రంపై ఎస్‌వోటీ పోలీసులు దాడులు నిర్వహించారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని పోచారం గ్రామంలో కల్తీ పాల తయారీ కేంద్రంపై ఎస్‌వోటీ మహేశ్వరం జోన్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. హైడ్రోజన్ పెరాక్సైడ్, ధోల్‌పూర్ పాలపొడిని కలిపి కల్తీ పాలు తయారు చేస్తున్నట్లు గుర్తించారు. అంతేకాకుండా ఇలా తయారు చేసిన కల్తీ పాలను హైదరాబాద్‌లోని వినియోగదారులకు సరఫరా చేస్తున్నట్లు అధికారుల దాడుల్లో బయటపడింది.

కల్తీ పాల తయారీ, సరఫరా చేస్తున్న ఆండే శ్రీశైలంను(43) గాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు శ్రీశైలం.. పోచారం గ్రామంలో నివాసం ఉంటూ పాల వ్యాపారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో100 లీటర్ల కల్తీ పాలతో పాటు1 లీటర్ హైడ్రోజన్ పెరాక్సైడ్, ధోల్‌పూర్ పాలపొడి ప్యాకెట్లు 35(ఒక్కోటి కిలో) అధికారులు సీజ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కల్తీ పాలను తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారి పట్ల కఠిన చర్యలు తప్పని పోలీసులు హెచ్చరించారు.

తమిళనాడు బోటు ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం

గ్లోబల్ వార్త – అమరావతి : తమిళనాడు మత్స్యకారుల బోటు ప్రమాదంపై సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈనెల 3న తమిళనాడుకు చెందిన మత్స్యకారుల బోటు.. ప్రకాశం జిల్లా కొత్తపట్నం వద్ద సముద్రంలో బోల్తా పడి తీరానికి కొట్టుకొచ్చిన విషయం తెలిసిందే. బోటులో మొత్తం 9 మంది ఉండగా... ఏడుగురు మృతి చెందారు. మరో ఇద్దరు గల్లంత య్యారు. 'మురసు' తుఫాన్ ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్లే ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. గల్లంతైన ఇద్దరి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. సమన్వయంతో పనిచేయాలని కోస్ట్‌గార్డ్, మెరైన్ పోలీసులు, స్థానిక మత్స్యకారు లకు సూచన లు చేశారు. పోస్టుమార్టం ప్రక్రియలు త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. తమిళనాడు అధికారులతో సమన్వయం చేసుకుని మృతదేహాలను వారి స్వస్థలాలకు పంపాలని చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

బోటు ప్రమాదంపై హోంమంత్రి..

తమిళనాడు మత్స్యకారుల బోటు ప్రమాదంపై హోంమంత్రి అనిత విచారం వ్యక్తం చేస్తూ.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తుఫాన్ ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్లే ప్రమాదం జరిగిందన్నారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీసులు సమన్వయంతో పనిచేయాలని హోం మంత్రి అనిత సూచించారు.

విధుల్లో ఉన్న ఉపాధ్యాయినికి గుండెపోటు

ఉమ్మడి అనంతలో ఘటనలు



గ్లోబల్ వార్త – అనంతపురం: పరిషత్ ఎన్నికల రోజు ఉమ్మడి అనంతపురం జిల్లాలో గురు వారం ఇద్దరు గుండెపోటుతో, ఒకరు రోడ్డు ప్రమాదంలో మృతిచెందా రు. అనంతపురం జిల్లా కూడేరు మండలం కదదరకుంటలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయిని హరిత గౌడు (57) గుండెపోటుతో మృతి చెందా రు. ఈమె డి.హీరేహాళ్ మండలం కాద లూరు పాఠశాలలో పనిచేస్తున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఆమెకు కూడేరు మండలం కదదరకుంటలో డ్యూటీ వేశారు. ఆమె బుధవారం రాత్రి ఎన్నికల సామగ్రితో కదదర కుంట చేరుకుని, అక్కడే బస చేశారు. గురువారం ఉదయం ఎన్నికల విధుల్లో పాల్గొన్నారు. కాసేపటికే ఛాతీలో నొప్పిగా ఉందని చెప్పడంతో ఏఎన్‌ఎం పరీక్షించి, ఆస్పత్రికి వెళ్దామన్నా రు. ఉదయం 11.30కు కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసు కెళ్లారు. అక్కడ ప్రథమ చికిత్స చేసి, అనంతపురం జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి, ఆమె గుండెపోటుతో మృతిచెందినట్లు తెలిపారు.

కారు ఢీకొని వలస కూలీ మృతి

ఓటు వేసేందుకు స్వస్థలానికి వచ్చిన వలస కూలీ భాస్కర్ గౌడ్(46) రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఆయన స్నేహితుడు వెంకప్ప తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన అనంత పురం జిల్లా గుత్తి ఆర్‌ఎస్ సమీపంలో జరిగింది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం చెన్నంపల్లికి చెందిన భాస్కర్ గౌడ్(46) పనుల కోసం తెలంగాణ వెళ్లాడు. ఎన్నికల్లో ఓటు వేసేందుకు స్వగ్రామానికి వచ్చాడు. గురు వారం ఓటు వేశాక మిత్రుడు వెంకప్పతో కలిసి బైక్‌పై గుత్తి వచ్చారు. తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా గుత్తి ఆర్ఎస్ వద్ద ఓ కారు అతివేగంగా వచ్చి డివైడర్‌ను ఢీకొని, సెంట్రల్ లైటింగ్ స్తంభాన్ని బలంగా తాకింది. దీంతో స్తంభం విరిగి భాస్కర్‌గౌడ్, వెంకప్పల బైక్‌పై పడింది. భాస్కర్ గౌడ్ అక్కడికక్కడే మృతి చెందారు.



గొడ్డలిపార్టీ అరాచకాలు..

అనంతపురం: ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ సందర్భం గా వైసీపీ అరాచకాలకు దిగింది. పోలింగ్ ప్రశాంతంగా సాగ కుండా అడ్డుకునేందుకు అనేక కుట్రలు చేసింది. ప్రశాంతంగా ఉన్న పోలింగ్ కేంద్రాల వద్దకెళ్లి వైసీపీ వర్గీయులు కయ్యానికి కాలు దువ్వారు. గొడవలు, ఘర్షణలు, బ్యాలెట్ పేపర్ల చించి వేత, బాక్సులు ధ్వంసం చేయడం తదితర ఘటనలతో వీరంగం సృష్టించారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించు కోవడాన్ని జీర్ణించుకోలేని వైసీపీ మూకలు.. ఆ పార్టీ స్థానిక ముఖ్య నేతల ప్రోద్బలంతో దాడుల కు తెగబడ్డారు. గురువారం ఉదయం 7 గంటలకు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రారంభంకాగానే... ఓటర్లు పెద్ద ఎత్తు న బారులు తీరారు. అది జీర్ణించుకోలేని వైసీపీ కుట్రలకు తెరలేపింది. ఆ మేరకు పలు ప్రాంతాల్లో గొడవలు, ఘర్షణలకు ఆ పార్టీ శ్రేణులు దిగాయి.

అనంతపురం క్రైం: పరిషత్ పోలింగ్ వేళ ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ జగదీష్ హెచ్చరించారు. ఆయన గురువారం పలు ప్రాంతాల్లో పర్యటిం చి, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను పర్యవేక్షించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. రాప్తాడు, ప్రసన్నాయపల్లి పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా చర్యలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని ఆదేశించారు.

పోలింగ్ కేంద్రాల వద్ద 'ఈగల్ ఐ' నిఘా పెట్టామన్నారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిఘా ఉంచామన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, రౌడీమూకల చొరబాట్లను వీటి ఆధారంగా పసిగడతా మన్నారు. క్షేత్రస్థాయి పోలీసు అధికారులు బాడీ వార్న్ (ధరించే) కెమెరాలతో విధుల్లో ఉంటారన్నారు. అల్లర్లు, గొడవలకు పాల్పడిన వారిని డిజిటల్ ఆధారాలతో గుర్తించి, చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

28 జడ్పీటీసీ.. 353 ఎంపీటీసీ స్థానాలకు పోలింగ్

జిల్లాలో 31 జడ్పీటీసీ స్థానాలుండగా... మూడు ఏకగ్రీవ మయ్యాయి. ఇందులో గుంతకల్లు, గుత్తి, పామిడి జడ్పీటీసీ స్థానాలున్నాయి. మిగిలిన 28 స్థానాలకు పోలింగ్ నిర్వహిం చారు. మొత్తం 12,44,920 ఓట్లు ఉండగా.. 8,89,333 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లావ్యాప్తంగా 71.44 శాతం ఓట్లు పోలయ్యాయి. 412 ఎంపీటీసీ స్థానాలకుగానూ 59 ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 353 స్థానా ల్లో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో విశేషమేమం టే... గుంతకల్లు నియోజకవర్గంలోని మూడు జడ్పీటీసీ స్థానాలతో పాటు ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం కావడంతో ఆ నియోజక వర్గంలో పోలింగ్ జరగలేదు.

శాంతిపురం కేసు కొట్టివేత.. 29 మంది టీడీపీ నేతలకు ఊరట

గ్లోబల్ వార్త – చిత్తూరు

శాంతిపురం కేసులో టీడీపీ నేతలకు భారీ ఊరట లభించింది. శాంతిపురం కేసును కొట్టివేస్తూ కుప్పం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డితో పాటు 28 మంది టీడీపీ నాయకులకు ఊరట లభించినట్లైంది. 2021లో రైతుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ధర్నాకు సంబంధించి కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. రాళ్లబుదుగూరు పోలీస్ స్టేషన్‌లో సీసీ నంబర్ 220/2022 కింద కేసు నమోదు అవగా.. ఈ కేసులో ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి ఏ–1 నిందితుడిగా ఉన్నారు. నిందితుల్లో పి.మనోహర్, పి.ఎస్. మునిరత్నం, గౌనివారి శ్రీనివాసులు తదితరులు ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి శుక్రవారం కుప్పం కోర్టుకు ఎమ్మెల్యే సహా టీడీపీ నాయకులు హాజరయ్యారు. సుదీర్ఘ విచారణ అనంతరం కేసును కొట్టివేస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించడంతో టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. కోర్టు ప్రాంగణం వద్ద స్వీట్లు పిణీ చేస్తూ సంబరాలు చేసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజకీయ కక్షతో తప్పుడు కేసులు పెట్టారని, న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి వ్యాఖ్యానించారు.



భీమవరానికి వరద ముప్పు

గ్లోబల్ వార్త – పశ్చిమగోదావరి

పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరానికి వరద ముప్పు పొంచి ఉంది. భారీ వర్షాల కారణంగా భీమవరం వద్ద యనమదుర్రు డ్రైన్ ఉధృతంగా ప్రవహిస్తోంది. యనమదుర్రు డ్రైన్ ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో డ్రైనేజీలు నుంచి వరద నీరు వెనక్కి ఎగదన్నుతున్న పరిస్థితి. దీంతో పల్లపు ప్రాంతాల్లో వరద నీరు నిలిచి పోయింది. యనమదుర్రు వరద ప్రవాహం నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే రెండవ ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. యనమదుర్రు డ్రైన్ ఉధృతి పెరిగి ఇళ్లలోకి నీరు చేరుతుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. పల్లపు ప్రాంతాలలోని వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచిస్తున్నారు. మరోవైపు పాలకొడేరు వద్ద గోస్తని నది ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో పాలకోడేరు సబ్‌స్టేషన్‌లోకి వరద నీరు వచ్చి చేరింది.



బంగ్లాదేశ్‌లోని వీడియో అమరావతిదని ప్రచారం


వాస్తవాలతో ఎండగట్టిన లోకేశ్

గ్లోబల్ వార్త – అమరావతి: ఇటీవల కురిసిన వర్షాలకు రాజధాని మునిగిపోయిందం టూ వైసీపీ మాజీ ఎమ్మెల్యే సామాజిక మాధ్యమాల్లో చేసిన ప్రచారాన్ని మంత్రి లోకేశ్ వాస్తవాలతో ఎండగట్టారు. బంగ్లాదేశ్‌లో నీట మునిగిన ప్రాంతాల వీడియోని అమరావతిలో ప్రాంతాలంటూ వైసీపీ నేతలు ప్రచారం చేయడంపై లోకేశ్ స్పందిం చారు. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో ఫొటోలతోసహా వివరిస్తూ... 'నిజం గడప దాటే లోపు అబద్ధం ప్రపంచాన్ని చుట్టి వస్తుందన్న నానుడి వైసీపీ ఫేక్ ముఠాలకు వర్తిస్తుంది. తప్పుడు ప్రచారాలతో అమరావతి అభివృద్ధిని అడ్డుకోలేరు' అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు.



స్పోర్ట్స్ డెస్క్: అఫ్గానిస్థాన్‌తో జరుగుతున్న తొలి టెస్టులో జింబాబ్వే బ్యాటర్లు శతకాలతో చెలరేగుతున్నారు. ఇప్పటికే బ్రెండన్ టేలర్ (131) సెంచరీ చేయగా, తాజాగా కెప్టెన్ బ్రియాన్ బెన్నెట్ కూడా అజేయ శతకం (128)తో రాణించాడు. తద్వారా జింబాబ్వే 400 పరుగుల మార్క్‌ను దాటి భారీ స్కోరు దిశగా వెళ్తోంది. రెండో రోజు ఆటలో సెంచరీ బాదిన కెప్టెన్ బెన్నెట్ ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అంతేకాక టీమిండియా మాజీ కెప్టెన్ సునీల్ గావస్కర్, స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ సరసన బెన్నెట్ నిలిచాడు. టెస్టుల్లో కెప్టెన్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న తొలి మ్యాచ్‌లోనే సెంచరీ బాదిన ఆటగాళ్ల జాబితాలో బ్రియాన్ బెన్నెట్ చోటు సంపాదించాడు. ఇప్పటివరకు 35 మంది ప్లేయర్లు ఈ రికార్డు సాధించారు. కోహ్లీ, విజయ్ హజారే, గావస్కర్, గిల్ వంటి దిగ్గజాల సరసన బ్రియాన్ నిలిచాడు. ఇందులో విరాట్ కోహ్లీ, గ్రెగ్ చాపెల్ మాత్రం కెప్టెన్ బాధ్యతలు తీసుకున్న తొలి మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ సెంచరీలు బాదిన క్రికెటర్లుగా రికార్డులకెక్కారు. అయితే జింబాబ్వే తరఫున కెప్టెన్‌గా డెబ్యూ సెంచరీ బాదిన నాలుగో ప్లేయర్‌గా బ్రియాన్ బెన్నెట్ నిలిచాడు. గతంలో 1992లో డీఎల్ హూగ్‌టన్ (121 పరుగులు), 2011లో బ్రెండన్ టేలర్ (105 నాటౌట్), 2020లో బంగ్లాదేశ్‌తో టెస్టులో క్రెయిగ్ ఎర్విన్ (107) సెంచరీలు బాదారు.

చత్తీస్‌గఢ్‌పై వికెట్ తేడాతో విజయం



సికింద్రాబాద్: ఓటమి ఖాయమనుకున్న దశలో హైదరాబాద్ అద్భుతమే చేసింది. 259 పరుగుల ఛేదనలో జట్టు ఓ స్థితిలో 220/9 స్కోరుతో నిలిచింది. అయినా పట్టు వదలకుండా దాదాపు 17 ఓవర్లపాటు అనికేత్ రెడ్డి (39 నాటౌట్), రక్షణ్ రెడ్డి (15 నాటౌట్) క్రీజులో నిలిచారు. దీంతో పంజాబ్‌తో జరిగిన గ్రూప్ 'బి' మ్యాచ్ ఆఖరి రోజు హైదరాబాద్ 259/9 స్కోరు సాధించి వికెట్ తేడాతో నెగ్గింది. ఈ విజయంతో జట్టుకు ఆరు పాయింట్లు లభించాయి. అభిరత్ (68), వరుణ్ గౌడ్ (55) హాఫ్ సెంచరీలు సాధించారు. దేవ్ ఆదిత్యకు మూడు.. జయంత్, అజయ్, జడేజాలకు రెండేసి వికెట్లు దక్కాయి. తొలి ఇన్నింగ్స్‌లో చత్తీస్‌గఢ్ 284, హైదరాబాద్ 280 పరుగులు చేయగా.. చత్తీస్‌గఢ్ రెండో ఇన్నింగ్స్‌లో 254 పరుగులు చేసింది. మరోవైపు ఎలీట్ గ్రూప్ 'బి'లో ఆంధ్ర–పంజాబ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది.



భారత హాకీ జట్టు చరిత్ర..

ఆరోసారి ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ కైవసం!

హాకీ మైదానంలో భారత ఆటగాళ్ల జోరు మరోసారి ప్రపంచానికి తెలిసింది. ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ ఆరంభంలో భారత్ వెనుకబడినా.. పట్టుదలతో పోరాడి ప్రత్యర్థిని చిత్తు చేసింది. జపాన్‌తో జరిగిన తుది పోరులో 4–1తో విజయం సాధించి ఆరోసారి ఆసియా ఛాంపియన్స్‌గా మారి ట్రోఫీని ముద్దాడింది. దీంతో ఈ టోర్నీలో అత్యధిక టైటిళ్లు సాధించిన జట్టుగా భారత్ చరిత్ర సృష్టించింది.

వెనుకబడినా.. వెనకడుగు వేయలేదు!

మొహాలీలోని ఒలింపియన్ బల్బీర్ సింగ్ సీనియర్ అంతర్జాతీయ హాకీ స్టేడియంలో జరిగిన ఫైనల్లో భారత్‌కు జపాన్ గట్టి పోటీ ఇచ్చింది. తొలి గోల్ సాధించి భారత జట్టును ఒత్తిడిలోకి నెట్టింది. అయితే ఆ తర్వాత భారత ఆటగాళ్లు సమష్టిగా పోరాడుతూ ప్రత్యర్థి ఆధిక్యాన్ని తుడిచి పెట్టారు. షిలానంద్ లక్రా నేతృత్వంలో జట్టు పుంజుకోగా.. చివరి క్వార్టర్‌లో భారత ఆటగాళుదూకుడు పెంచారు. వరుస గోల్స్‌తో జపాన్‌ను వెనక్కి నెట్టి 4–1తో విజయం సాధించారు.

ఆసియా హాకీలో భారత్‌దే ఆధిపత్యం

ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో భారత జట్టు విజయాల పరంపర ప్రత్యేకమైనది. 2011లో తొలిసారి టైటిల్ సాధించిన భారత్.. 2016లో రెండోసారి విజేతగా నిలిచింది. 2018లో పాకిస్థాన్ తో కలిసి సంయుక్త విజేతగా నిలిచింది. 2023లో మలేషియాపై విజయం సాధించి నాలుగో టైటిల్‌ను అందుకుంది. 2024లో చైనాను ఓడించి ఐదోసారి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఇప్పుడు జపాన్‌పై గెలుపుతో ఆరో టైటిల్‌ను సాధించి తన ఆధిపత్యాన్ని మరోసారి చాటుకుంది.

అజేయంగా సాగిన ప్రస్థానం

ఈ టోర్నీలో భారత జట్టు ఆరంభం నుంచే అద్భుత ప్రదర్శన చేసింది. లీగ్ దశలో ఆడిన ఐదు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించి అజేయంగా నిలిచింది. సెమీఫైనల్లో దక్షిణ కొరియాపై 8–1తో భారీ విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది. అక్కడ జపాన్‌ను ఓడించి మరోసారి ఆసియా ఛాంపియన్‌గా నిలిచింది. వరుస విజయాలతో సాగిన భారత ప్రస్థానం.. ఆరో టైటిల్‌తో ఘనంగా ముగిసింది.

రొనాల్డో గుడ్‌బై ....అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలు



క్రిస్టియానో రొనాల్డో.. మైదానంలో అతడి వేగం ప్రత్యర్థులకు వణుకే. బంతి అతడి కాళ్లకు చిక్కితే గోల్ పోస్టుపై దండయాత్రే. అమాంతం గాల్లోకి ఎగిరి అతడు సంధించే హెడర్లు అభిమానులకు కనువిందే. రికార్డులు అతడి వెంట పరుగులు తీశాయి. విజయాలు తన చిరునామాగా మారాయి. కానీ పోర్చుగల్ నుంచి అత్యున్నత శిఖరాల దాకా సాగించిన ప్రయాణాన్ని రొనాల్డో ముగించాడు. ఇక అంతర్జాతీయ పోటీలో నెంబర్ 7 జెర్సీని చూడలేం. జాతీయ జట్టు నుంచి వీడ్కోలు తీసుకుం టున్నట్టు 41 ఏళ్ల రొనాల్డో ప్రకటించాడు. అయితే క్లబ్ మ్యాచ్‌లలో కొనసాగుతానని తెలిపాడు.

లిస్బన్: ఆధునిక ఫుట్‌బాల్ చరిత్రలో మరో శకం ముగిసింది. సరిగ్గా నెల క్రితం అర్జెంటీనా సూపర్‌స్టార్ లియోనెల్ మెస్సీ చివరి ఆట ఆడేయగా.. తాజాగా పోర్చుగల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో కూడా అదే బాటన నడిచాడు. రెండు దశాబ్దాల తన అంతర్జాతీయ ఫుట్‌బాల్ కెరీర్‌కు ముగింపు పలుకుతున్నట్టు గురువారం సోషల్ మీడియాలో ప్రకటించాడు. అయితే సౌదీ అరేబియాకు చెందిన అల్ నాసర్ క్లబ్ తరపున మాత్రం కొనసాగుతానని వెల్లడించాడు. ఫుట్‌బాల్ చరిత్రలో పలు రికార్డులను తన పేరిట లిఖించుకున్న 41 ఏళ్ల రొనాల్డో.. దేశం తరపున 234 మ్యాచ్‌లు ఆడాడు. ఎవరికీ సాధ్యం కాని రీతిలో 146 గోల్స్ కొట్టాడు. 'పోర్చుగీస్ ప్రజలారా.. మన జట్టుకు చెందిన నెంబర్. 7 జెర్సీని తిరిగి ఇచ్చే సమయం వచ్చేసింది. ఈ జెర్సీ నా ఒక్కడిదే అని నేనెప్పుడూ అనుకోలేదు. కానీ 23 ఏళ్లుగా అది నా ఒంటిపైనే ఉండడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్టేడియాలకు నాతోపాటు తీసుకెళ్లే అదృష్టం దక్కింది. ఇక భవిష్యత్ తరాలకు దీన్ని అందించే సమయం ఆసన్నమైంది. 2003, ఆగస్టులో ఆరంభమై నా జీవితాన్ని శాశ్వతంగా మార్చివేసిన ప్రయాణం ఇక ముగిసింది. గోల్స్ వస్తుంటాయి, పోతుంటాయి. ట్రోఫీలు మ్యూజియాలకు చేరుతుంటాయి. రికార్డులు బద్దలవుతుంటాయి. కానీ ప్రజల హృదయాల్లో స్థానాన్ని మాత్రం ఎవరూ చెరిపి వేయలేరని తెలుసుకున్నా' అని వీడియో సందేశంలో రొనాల్డో భావోద్వేగంతో స్పందించాడు.

ప్రధాన కోచ్‌తో పొసగక..: అక్టోబరులో నేషన్స్ లీగ్ మ్యాచ్ కోసం రొనాల్డోను పోర్చుగల్ కోచ్ జార్జి జీసస్ తుది జట్టులోకి తీసుకోలేదు. అతడు జట్టు సబ్‌స్టిట్యూట్‌గా ఉండడం 18ఏళ్లలో ఇదే తొలిసారి. దీన్ని అవమానంగా భావించిన రొనాల్డో వెంటనే జట్టు శిబిరం నుంచి వాకౌట్ చేశాడు. అనంతరం జట్టు ఆటగాళ్లకు తన ప్రవర్తనపై క్షమాపణలు చెప్పినా, కోచ్‌ను మాత్రం పట్టించుకోలేదు. డెన్మార్క్, వేల్స్ జట్లతో జరిగే నేషన్స్ లీగ్ మ్యాచ్‌ల కోసం జాతీయ జట్టును ప్రకటించడానికి ఒకరోజు ముందే రొనాల్డో రిటైర్మెంట్ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. రొనాల్డో తన చివరి మ్యాచ్‌ను సెప్టెంబరు 24న వేల్స్‌పై ఆడాడు.

ఫిఫా కప్ అందుకోకుండానే..

23 ఏళ్ల కెరీర్‌లో రొనాల్డో ఎన్నో ఘనతలు సాధించాడు. కెప్టెన్‌గా పోర్చుగల్‌కు 2016లో తొలి యూరో ఛాంపియన్‌షి?పను, 2019, 2025ల్లో నేషన్స్ లీగ్ కప్‌లను అందించాడు. అయితే ఆటపరంగా ఎంత పేరు తెచ్చుకున్నా, అతనికి ఫిఫా వరల్డ్‌కప్ మాత్రం అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. దేశం తరపున అత్యధికంగా ఆరు సార్లు ఈ మెగా టోర్నీలో పాల్గొన్నా ఫలితం లేకపోయింది. రొనాల్డో తొలిసారి పాల్గొన్న (2006) టోర్నీలో మాత్రం జట్టు అత్యుత్తమంగా సెమీస్ దాకా చేరింది. ఇక ఈ ఏడాది వరల్డ్‌కప్‌లో క్వార్టర్స్‌తోనే జట్టు ప్రయాణం ముగిసింది.

PRINTED, PUBLISHED AND OWNED DONDLAVAGU BHAVYA, PRINTED AT LAKSHMI OFFSET PRINTERS, CHUTTUGUNTA, VIJAYAWADA AND PUBLISHED FROM VIJAYAWADA
D.NO. 28-2-22, II FLOOR, SHAIK MOHIDDEEN STREET, ARUNDELPET, VIJAYAWADA-520002. EDITOR DONDLAVAGU BHAVYA. PH . 08562-461571 APTEL/2025/16480